

2లో

పుష్కరాల ఏర్పాట్ల ప్రతిపాదనలు సోమవారంలోగా అందించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

సూచన భక్తుల సౌకర్యాలు, భద్రతకు శాఖలు ప్రణాళికలు రూపొందించాలి



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 07, నవంబర్ 2026 16 పేజీలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త: మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కరువైంది.రైతులు ఎంతో ఆశతో పండించిన పంటను విక్రయించుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలు సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆలస్యం గా ప్రారంభం కావడం,ధాన్యం తూకం ప్రక్రియ సక్రమంగా సాగకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదే అదనుగా భావించిన దళారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ అందినంత దోచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



సిండికేట్

మర్మం వీడేదెప్పుడు..?

- ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకునేదెప్పుడు..?
- గ్రామాలకు మద్యం సరఫరాపై వీడని సందేహాలు!..
- బెల్టు షాపుల నిర్వాహణ, వేలం పాటల పై స్పష్టత ఏది?
- ప్రత్యేక సింబల్ ఉన్న స్టిక్కం వ్యవహారంపై విచారణ ఎక్కడ?
- గత వార్త కథనం లో ఇచ్చిన హామీ చర్యలు ఎక్కడ?
- అధికారుల చర్యలపై ప్రశ్నలు!
- జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి.!

2లో

బీర్‌పూర్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో మద్యం విక్రయాల వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తోంది. వైన్స్‌ల నుంచి గ్రామాలకు మద్యం సరఫరా జరుగుతోందనే ఆరోపణలు, బెల్ట్ షాపుల నిర్వహణ, అక్రమ విక్రయిస్తున్న మద్యం బాటిళ్లపై ప్రత్యేక గుర్తు (సింబల్) ఉన్న స్టిక్కర్ల వ్యవహారం, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఇప్పటికీ స్పష్టత రావాల్సి ఉంది. వైన్స్‌ల మధ్య ఏదైనా సమన్వయంతో కూడిన వ్యవస్థ ఉందా? ఈ వ్యవహారం వెనుక అసలు వాస్తవాలేమిటి? అనే ప్రశ్నలు మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

చత్తీస్‌ఘడ్-తెలంగాణ సరిహద్దుల్లో.. మావోయిస్టుల



711 గ్రేనేట్ లాంచర్ సెల్స్ లభ్యం.. ఉల్లిక్కిపడ్డ పోలీస్ యంత్రాంగం..

జమ్మికుంట, హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలో ఏ అంతర్గత శక్తుల వల్ల దేశ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకూడదన్న భారత ప్రభుత్వం దృడ సంకల్పంతో దేశంలోని మావోయిస్టు నక్సల్స్ ప్రభావిత 16 రాష్ట్రాలతో కలిసి నిర్దిష్టమైన ప్రణాళికతో రెండన్నర సంవత్సరాల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ ఆపరేషన్ -1, కగార్ ఆపరేషన్ -2తో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని ముప్పెట దాడులు చేయడంతో వందలాది మంది మావోయిస్టులు మృత్యువాత చెందగా, వేలాది మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయినప్పటికి.. అన్నలు మాత్రమే బయటకు వచ్చారు.. ఆర్థిక మూలాలు, ఆయుద సంపత్తి అడవుల్లోనే ములుగుతున్నాయి. గత 8 మాసాలుగా 2026 మార్చి 31 తర్వాత భారత ప్రభుత్వం సిఆర్‌పిఎఫ్, కోబ్రా, స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలను యధావిధిగా దండకారణ్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో డంపులో గుర్తించే కార్యక్రమంలో కసరత్తు చేస్తుంది.

10లో

సిండికేట్

మర్మం వీడేదెప్పుడు..?

ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకునేదెప్పుడు..?

వైన్స్‌ల నుంచి గ్రామాలకు మద్యం సరఫరాపై వీడని సందేహాలు!

బెల్టు షాపుల నిర్వాహణ, వేలం పాటల పై స్పష్టత ఏది?

ప్రత్యేక సింబల్ ఉన్న స్టిక్కం వ్యవహారంపై విచారణ ఎక్కడ?

గత వార్త కథనం లో ఇచ్చిన హామీ చర్యలు ఎక్కడ?

అధికారుల చర్యలపై ప్రశ్నలు!

జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి.!

బీర్‌పూర్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో మద్యం విక్రయాల వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తోంది. వైన్స్‌ల నుంచి గ్రామాలకు మద్యం సరఫరా జరుగుతోందనే ఆరోపణలు, బెల్ట్ షాపుల నిర్వహణ, అక్కడ విక్రయిస్తున్న మద్యం బాటిళ్లపై ప్రత్యేక గుర్తు (సింబల్) ఉన్న స్టిక్కర్ల వ్యవహారం, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఇప్పటికీ స్పష్టత రావాల్సి ఉంది. వైన్స్‌ల మధ్య ఏదైనా సమన్వయంతో కూడిన వ్యవస్థ ఉందా? ఈ వ్యవహారం వెనుక అసలు వాస్తవాలేమిటి? అనే ప్రశ్నలు మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

గతంలో హామీ ఇచ్చారు.. తనిఖీల వివరాలేవి?

మండలంలో మద్యం విక్రయాలపై గతంలో వెలువడిన వార్తా కథనంలో ప్రస్తావించిన అంశాలపై అవసరమైన చోట్ల తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని అధికారులు అప్పట్లో పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత బీర్‌పూర్ మండల ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సై మరియు ఇతర అధికారులు చేపట్టిన తనిఖీలు, విచారణలు, కేసుల నమోదు, ఇతర చర్యలకు సంబంధించిన వివరాలు ఇప్పటికీ అధికారికంగా వెల్లడికావడం లేదు. క్షేత్రస్థాయిలో ఏం పరిశీలించారు? ఎలాంటి ఉల్లంఘనలు గుర్తించారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? అన్నది ప్రజలకు తెలియాల్సి ఉంది. కేవలం



ఫిర్యాదుల కోసం ఎదురు చూడకుండా అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

వైన్స్‌ల స్టాక్ రికార్డులు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి రావా?

వైన్స్ షాపుల నుంచి గ్రామాలకు మద్యం సరఫరా జరుగుతోందనే ఆరోపణలపై బీర్‌పూర్ మండల ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సై మరియు ఇతర అధికారులు దృష్టి సారించాలి. వైన్స్‌ల కొనుగోళ్లు, విక్రయాలు, రోజువారీ స్టాక్ వివరాలు, సరఫరా బిల్లులు, రవాణా రికార్డులను పరిశీలిస్తే మద్యం ఎక్కడి నుంచి వస్తోంది? ఎక్కడికి తరలుతోంది? అనే అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలాగే గ్రామాల్లో విక్రయిస్తున్న మద్యం బాటిళ్లపై కనిపిస్తున్న ప్రత్యేక గుర్తు ఉన్న స్టిక్కర్లు ఎక్కడి నుంచి వచ్చాయి? వాటి వెనుక ఉద్దేశం ఏమిటి? అన్న అంశాలపైనా విచారణ జరగాలి. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపైనా అధికారులు వాస్తవాలను వెల్లడించాలి.

ప్రభుత్వ నిబంధనలు ఏం చెబుతున్నాయి..? వేలంపాటల చట్టబద్ధత ఏది?

తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968లోని సెక్షన్ 15 ప్రకారం లైసెన్స్ లేదా అనుమతి లేకుండా మద్యం విక్రయించడం నిషేధం. సెక్షన్ 17 ప్రకారం మద్యం విక్రయానికి సంబంధించిన ప్రత్యేక హక్కులు ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో మంజూరు కావాలి. సెక్షన్ 52 ప్రకారం లైసెన్స్ కలిగిన మద్యం తయారీ, విక్రయ ప్రదేశాలను తనిఖీ చేయడంతో పాటు రికార్డులను పరిశీలించే అధికారం సంబంధిత ఎక్సైజ్ అధికారులకు ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ పేరుతో జరుగుతున్న వేలంపాటలకు చట్టబద్ధమైన అనుమతులు లేదా సంబంధిత లైసెన్స్‌లు ఉన్నాయా? ఈ వ్యవహారంపై బీర్‌పూర్ మండల ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సై మరియు ఇతర అధికారులు విచారణ చేపట్టారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

స్థానిక అధికారుల తనిఖీల వివరాలేవి?

వైన్స్‌ల నుంచి గ్రామాలకు మద్యం సరఫరా, బెల్ట్ షాపుల నిర్వహణ, ప్రత్యేక స్టిక్కర్ల వ్యవహారం, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై బీర్‌పూర్ మండల ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సై మరియు ఇతర అధికారులు ఎలాంటి తనిఖీలు చేపట్టారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను వెల్లడించాలి. బీర్‌పూర్ మండలానికి ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ధర్మపురి ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సై మరియు ఇతర అధికారులు తమ వైఖరిని స్పష్టం చేయాలి. మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణలు, బెల్ట్ షాపుల నిర్వహణ, ప్రత్యేక స్టిక్కర్ల వ్యవహారంపై అధికారిక వివరణ ఇవ్వడం ద్వారా ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలి.

జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించాలి!

స్థానిక స్థాయిలో చర్యలపై స్పష్టత రావాల్సి ఉన్న నేపథ్యంలో జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు బీర్‌పూర్ మండలంపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైతే ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టాలి. వైన్స్‌ల రికార్డులు, సరఫరా వివరాలు, గ్రామాల్లో మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణలను పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో నెలకొన్న సందేహాలపై అధికారిక వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

వివరణ కోరినా.. అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు!

ఈ అంశాలపై బీర్‌పూర్ మండల ఎక్సైజ్ శాఖ సీఐ, ఎస్సైలను ఫోన్ ద్వారా సంప్రదించి వివరణ కోరేందుకు ప్రయత్నించినప్పటికీ,అధికారుల స్పందన అందుబాటులోకి రాలేదు కావున వారితో మాట్లాడటం సాధ్యపడలేదు గత కథనంకు సంబంధించి వారు చేపట్టిన చర్యల గురించి పూర్తి వివరాలు పొందటం సాధ్యపడలేదు. గతంలో ఇచ్చిన హామీ అనంతరం చేపట్టిన తనిఖీలు, కేసుల నమోదు, ఇతర చర్యల వివరాలపై అధికారుల వివరణ కోరుతున్నాం. వారి అధికారిక స్పందన అందితే తదుపరి కథనంలో ప్రచురించడానికి సిద్ధంగా ఉన్నాం.



అన్నదాతకు ఆగని నష్టాలు... దళారులకు పండిన పంట!

మద్దతు ధరకు దూరమైన రైతులు.. తక్కువ ధరలకు ధాన్యం విక్రయిస్తూ నష్టాలు

కేంద్రాల్లో తూకం కోసం మిగిలిన రైతుల ఎదురుచూపులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కరువైంది.రైతులు ఎంతో ఆశతో పండించిన పంటను విక్రయించుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాలు సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎద ర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆలస్యం గా ప్రారంభం కావడం,ధాన్యం తూకం ప్రక్రియ సక్రమంగా సాగకపోవడంతో రైతులు దళారులను ఆశ్ర యించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదే అదనుగా భావించిన దళారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తూ అందినంత దోచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మద్దతు ధరకు దూరంగా రైతులు..

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులకు అందని ద్రాక్షగా మారింది.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం జరగకపోవడం,రోజుల తరబడి ఎదురుచూడాల్సి రావడంతో రైతులు పండించిన పంటను నిల్వ చేసుకోలేకపోతున్నారు.మరోవైపు సాగు ఖర్చులు,పెట్టుబడులు,అప్పుల ఒత్తిడి రైతులను వెంటాడుతున్నాయి.దీంతో చేసేదేమీ లేక దళారులు చెప్పిన ధరకు ధాన్యం విక్రయిస్తున్నారు.

తక్కువ ధరలకు కొనుగోళ్లు..

దళారులు దొడ్డు రకం ధాన్యాన్ని క్వింటాలుకు రూ.1,950,సన్న రకం ధాన్యాన్ని రూ.2,600 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో పోలిస్తే ఈ ధరలు తక్కువగా ఉండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.పంట పండించేందుకు నెలల తరబడి శ్రమించిన రైతులకు గిట్టుబాటు ధర లభించకపోగా,దళారులకు మాత్రం లాభాలు ఆర్జించే అవకాశం దక్కుతోంది.

కేంద్రాలు ఉన్నా.. ఉపయోగం ఏది?..

మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ రైతులకు ఆశించిన ప్రయోజనం కలగడం లేదు.కేంద్రాల్లో కొనుగోళ్ల వేగవంతం కాకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్నారు.ఇప్పటికే పెద్ద గ్రామాల్లో దాదాపు 50 నుండి 80 లారీలా వరి ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేసినట్లు సమాచారం.కేంద్రాలు ప్రారంభించినా ధాన్యం తూకం సకాలంలో జరగకపోవడం వల్ల వాటి ఉద్దేశం నెరవేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర అమలు చేయాలి..

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రక్రియను వేగవంతం చేసి,ధాన్యం నిల్వలకు తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం విక్రయించని రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

పుష్కరాల ఏర్పాట్ల ప్రతిపాదనలు సోమవారంలోగా అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచన భక్తుల సౌకర్యాలు, భద్రతకు శాఖలు ప్రణాళికలు రూపొందించాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతి శాఖ స్పష్టమైన ప్రణాళికతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం సమీక్షిత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణశ్రీలతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశమై పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు పెద్దపల్లి జిల్లాలో అవసరమైన ఏర్పాట్లను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టనున్న పనుల జాబితా, వాటికి అవసరమైన నిధులు, అంచనా వ్యయం, విధులు నిర్వహించేందుకు కావాల్సిన సిబ్బంది వివరాలను సమగ్ర నివేదిక రూపంలో అందించాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధితో పాటు భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, మెరుగైన రహదారులు, రవాణా, పార్కింగ్ సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ తమ బాధ్యతలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదనలను సోమవారం నాటికి తప్పనిసరిగా సమర్పించాలని గడువు విధించారు. శాఖల నుంచి అందే నివేదికలను పరిశీలించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని, పుష్కరాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్యతో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డా, బి ఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన ఉప్పులేటి పవన్



అంతర్గాం, ప్రభాత వార్త : అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామానికి చెందిన దళిత నాయకుడు ఉప్పులేటి పవన్ కుమార్ జాతీయ దళిత సాహిత్య అకాడమి వారు ప్రతి ఏటా అందజేసే అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికయ్యాడు. ఈ మేరకు దళిత సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాధ కృష్ణ హైదరాబాద్ లో శుక్రవారం పవన్ కు ఆహ్వాన పత్రిక ను అందజేశారు.దళిత బహుజనుల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోయే కార్యక్రమం లో భాగంగా ప్రతి యేటా బహుజనులు హక్కుల కోసం పోరాడే నాయకులు, కవులు, రచయిత లను ఎంపిక చేస్తున్నట్లు నల్ల రాధ కృష్ణ తెలియజేశారు. ఈ నెల 15న ఢిల్లీ లో జరిగే కాన్ఫరెన్స్ పవన్ కు అవార్డు ను ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి పవన్ మాట్లాడుతూ ఇకనుండి మరింత భాద్యత తో దళిత బహుజనులైన ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనారిటీ ల సంక్షేమం, హక్కుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.పవన్ దళిత సాహిత్య అకాడమి జాతీయ అవార్డు కు ఎంపిక కావడం పట్ల మండలం లోని దళిత బహుజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెన్షన్ ఎప్పుడు వస్తుంది..?

సింగరేణి విశ్రాంత కార్మికుల ఎదురుచూపులు..
సీఎంపీఎఫ్ తీరుపై టీబీజీకేఎస్ సమరానికి సిద్ధం

గోదావరిఖని,ప్రభాత వార్త: ఉద్యోగ విరమణ తర్వాత ప్రశాంతంగా గడపాల్సిన వృద్ధాప్యంలో పెన్షన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రతి నెలా మొదటి రెండు రోజుల్లో బ్యాంకు ఖాతాలో జమ కావాల్సిన సొమ్ము సకాలంలో అందకపోవడంతో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నవంబర్ నెల పెన్షన్ చెల్లింపులో జాప్యం వారిని మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఆరోపించారు.గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆర్ జీవన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీపావళి వంటి పండుగ సమయంలో చేతిలో డబ్బులు లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎంపీఎఫ్ వ్యవహారాల్లో పారదర్శకత, సేవల అందుబాటుపై కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని రామమూర్తి పేర్కొన్నారు. రెండేళ్లుగా కార్మికులకు పీఎఫ్ చీటీలు అందడం లేదని, ఆన్‌లైన్‌లో వివరాలు తెలుసుకోవాలంటే సర్వర్ బిజీగా ఉందనే సమాచారం వస్తోందని తెలిపారు. తమ ఖాతాలో ఎంత మొత్తం ఉంది? ఎంత జమవుతోంది? ఎంత మినహాయిస్తున్నారు? అనే వివరాలు తెలుసుకోవడం కూడా కష్టంగా మారిందని విమర్శించారు. కనీసం గనుల వద్దనైనా పీఎఫ్ చీటీలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల కుటుంబ అవసరాలకు పీఎఫ్ సొమ్ము ఉపయోగపడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కుమార్తెల వివాహాలు, ఇల్లు లేదా ఇంటి స్థలం కొనుగోలు కోసం రుణాలకు దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి మంజూరు కావడం లేదని యూనియన్ నాయకుడు ఆరోపించారు. మరోవైపు 11వ వేతన ఒప్పందం నేపథ్యంలో పెరగాల్సిన పెన్షన్ ప్రయోజనాలు, వాటికి సంబంధించిన బకాయిల చెల్లింపులపైనా



స్పష్టత లేదని పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల పరిస్థితి ఏమిటి?

పదవీ విరమణ చేసిన కార్మికులకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ జారీ ప్రక్రియలోనూ జాప్యం జరుగుతోందని రామమూర్తి అన్నారు. ఉద్యోగ విరమణతో నెలవారీ జీతం నిలిచిపోతుంది. ఆ తర్వాత అందాల్సిన పెన్షన్ కూడా ఆలస్యమైతే కుటుంబ నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులకు నిర్దిష్ట సమయంలో పదోన్నతులు కల్పించకపోవడం కూడా అన్యాయమేనని విమర్శించారు.

ప్రత్యక్ష పోరాటానికి సన్నద్ధం

సీఎంపీఎఫ్ సిబ్బంది పనితీరుపై యాజమాన్యం, సంబంధిత అధికారులు దృష్టి సారించాలని రామమూర్తి డిమాండ్ చేశారు. పెన్షన్ చెల్లింపులు, పీఎఫ్ చీటీలు, రుణాల మంజూరు, పెన్షన్ బకాయిల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఆర్‌జీ. వన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు రాజేశం, దూటా శేషగిరి, కొండ్ర అంజయ్య, దేవేందర్, ఫిట్ సెక్రటరీలు ఉప్పులేటి తిరుపతి, రవీందర్, అప్సర్ పాషా, మీసా రాజు, భాస్కర్, నరేష్, ఆరిఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దు

రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా
రామగుండం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్
కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణపై అధికారులకు సూచనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్లను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా నిర్వహిస్తూ నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అధికారులకు, సిబ్బందికి సూచించారు. రామగుండం పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ హరి శేఖర్‌తో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల నమోదు, ఈసాక్ష్యా, ఈసమన్ల అమలు, విచారణలో ఉన్న కేసులు, పెండింగ్ పాత కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, వారిని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, కేసులకు సంబంధించిన వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని సూచించారు. రౌడీషీట్లలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఎస్‌హెచ్‌ఓలు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎన్‌డీపీఎస్, ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైల్వే పోలీస్ పరిధిలోని జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ అధికారులతో సమన్వయం కొనసాగించాలని చెప్పారు. స్టేషన్ రైటర్లతో సహా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని, పీఎం రాహత్ పథకంపై తొలుత పోలీస్ సిబ్బందికి, అనంతరం ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం, రికార్డుల నిర్వహణలో అలసత్వాన్ని సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో రామగుండం సీఐ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియామకం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఆషాడపు వెంకటేష్ పెద్దపల్లి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, నా నియామకానికి సహకరించిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి కి,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రమేష్ కి,బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను.

పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

జేఎన్టీయూ, మదర్ తెరిసా కళాశాలల్లో తనిఖీలు
బందోబస్తు, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: టీజీపీఎస్సీ పరీక్షల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు.



హైదరపల్లిలో దూడలకు నట్టల మందు పంపిణీ

జగిత్యాల అగ్రికల్చర్ (ప్రభాతవార్త): పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నత అధికారుల ప్రాథమిక పశువైద్య కేంద్రం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈనెల 2 నుండి 7 వరకు దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది ఈ మేరకు జగిత్యాల రూరల్ మండలం మండలం హైదరపల్లి గ్రామంలో శుక్రవా రంగేద జాతికి చెందిన దూడలకు నట్టల మందు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దారకోట చంద్రశేఖర్ పంచాయతీ సెక్రెటరీ శంకర్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణ చందర్ ఆఫీస్ సబార్డినేట్ అనిత పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు



నేరాలు-దారుణాలు



మెట్‌పల్లిలో బంగారు ఆభరణాల చోరీ కేసు ఛేదింపు

స్నేహితుడి ఇంట్లోనే చోరీ.. నిందితుడి అరెస్ట్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:
మెట్‌పల్లి పట్టణంలోని రెడ్డి కాలనీలో సుమారు 8 తులాల బంగారు ఆభరణాల చోరీ కేసును మెట్ పల్లి పోలీసులు శుక్రవారం ఛేదించారు. చైతన్య నగర్‌కు చెందిన ఇందూరి నవీన్ (26) ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ వివరాల మేరకు రెడ్డి కాలనీకి చెంది నతన స్నేహితుడు తలారి అభినవ్ ఇంటికి తరచూ వెళ్లే నవీన్, బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను గమనించి అక్టోబర్ 3న అదును చూసి దొంగిలించాడు. అనంతరం మణప్పురం గోల్డ్ లోన్స్‌లో మూడు విడతలుగా తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులను అప్పులు చెల్లించడంతో పాటు విలాసాలకు ఖర్చు చేశాడు. బాధితురాలు తలారి లావణ్య ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నవంబర్ 6న నవీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంగారం తాకట్టు పెట్టేందుకు ఉపయోగించిన సెల్‌ఫోన్, రశీదులు, స్టేట్‌మెంట్లను స్వాధీనం చేసుకొని నిందితుడిని మెట్‌పల్లి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్సై పి. కిరణ్ కుమార్ తెలిపారు.

డబుల్ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు

అధికారుల పర్యవేక్షణ కరువు.. కాంట్రాక్టర్ సిబ్బంది పర్యవేక్షణలోనే పనులు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని రాజుల గుట్టల నుండి జూలపల్లి గ్రామం వరకు ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ,, 4.82 కోట్ల వ్యయంతో చేపడుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత పది రోజులుగా రహదారి పనుల్లో భాగంగా ప్రతిరోజూ సుమారు పది లారీల మొరం తరలించి రోడ్డు నిర్మాణంలో వినియోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.అయితే ఇంత పెద్ద మొత్తంలో నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించాల్సి ఉండగా,అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పనుల వద్ద అధికారుల పర్యవేక్షణ కనిపించకపోవడంతో కాంట్రాక్టర్‌కు సంబంధించిన సూపర్‌వైజర్, ఇతర సిబ్బంది పర్యవేక్షణలోనే పనులు కొనసాగుతున్నాయని పేర్కొంటున్నారు.ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కోట్లాది రూపాయలు వెచ్చించి రహదారులను నిర్మిస్తుంటే,ఆ పనుల్లో ఉపయోగిస్తున్న మొరం నాణ్యత,నిర్మాణ ప్రమాణాలు,పనుల నిర్వహణపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం కాంట్రాక్టర్ సిబ్బంది పర్యవేక్షణకే పనులను వదిలేస్తే నాణ్యత విషయంలో రాజీ పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులు స్పందించి జూలపల్లి లో జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,వినియోగిస్తున్న మొరం నాణ్యతతో పాటు నిర్మాణ ప్రమాణాలను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.



పట్టణంలో సివిల్ సప్లై అధికారుల విస్తృత ఆకస్మిక తనిఖీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పత్రంలోని పలు బియ్యం విక్రయ దుకాణాలపై సివిల్ సప్లై, తూనికల, కొలతల అధికారులు సంయుక్తంగా విస్తృత తనిఖీలు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌లో బియ్యం కృత్రిమ కొరత సృష్టించకుండా, అధిక ధరలకు విక్రయించకుండా చూడటమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామన్నారు. వ్యాపారసంస్థలో బియ్యం బస్తాలకి ఉన్నటువంటి ధరలు కాకుండా లేబల్ మార్చి ఎక్కువ ధరలకి అమ్ముతున్న రెండు వ్యాపార సంస్థల పై తూనికలు, కొలతల అధికారులు కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో డిప్యూటీ తహశీల్దార్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది దుకాణాలు, గోదాములలో ఉన్న నిల్వలను క్షుణ్ణంగా లెక్కించారు. ధరల పట్టికల ప్రదర్శన, తూకాలు, నిల్వ రిజిస్టర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు.

ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణంలోని న్యూ బస్ స్టాండ్ వద్ద నిర్వహించిన ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరం నిర్వ హించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పరీక్షలు చేయించుకున్న ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గుంటుక మహేష్, కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు, కోశాధికారి పొలాస రవీందర్, మండలోజు రవీందర్, నల్ల గంగాధర్, కేజీ కృష్ణ, కల్లెం గంగారెడ్డి, కుడెల రాజేంద్ర ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

70 రకాల వంటకాలను ప్రదర్శించిన విద్యార్థులు..



భీమారం, ప్రభాతవార్త: విద్యార్థుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొం దించడమే లక్ష్యంగా భీమారం మండలం గోవిందారం గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సుమారు 70 రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. వివిధ రకాల సంప్రదాయ ఆహార పదార్థాలు, పోషక విలువలతో కూడిన వంటకాలను ప్రదర్శిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు వంటి పోషకాహార పదార్థాల అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, ఉప సర్పంచ్ లింగస్వామి, ఏపీసీ చైర్మన్ పేట లావణ్య నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ. రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన విద్యా ప్రమాణాల పెంచాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఎస్ ఆర్ ఎస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పాఠశాలల పనితీరును మండల విద్యాధికారి గంగుల నరేషం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, డిఆర్పి మహేష్ లు పరిశీలించారు. ఈ



సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. ప్రతి తరగతిలో విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి, చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి తరగతి నుంచి ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహించి, వారి అభ్యసన స్థాయిని అంచనా వేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించి, వాటి మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ రూపొం దించాలన్నారు. తెలుగు, ఇతర సబ్జెక్టులలో విద్యార్థుల అభ్యసన ప్రమా ణాలు మెరుగుపడేలా ప్రత్యేక బోధన చేపట్టాలని, రాబోయే మంత్లీ ఫోకస్ కాంపిటెన్సీ ఎంఎఫ్సీ 2 టెస్ట్ పరీక్షలకు విద్యార్థులను సమర్థ వంతంగా సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు 70 శాతం సాధించేలా కృషి చేయాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90 శాతం ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్,శ్రీనివాస్, ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, రాజ్ కుమార్ ఇన్స్ట్రక్టర్ ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలం లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్ లు ఇతర అధికారులతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టింగుల పేరుతో రైతులను మోసం చేసిందని, కానీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలిగిన ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. తూకం విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఊరుకోబోమని అన్నారు మండలం లోని మోహన్ రావు పేట, వెంకటాపూర్, చిన్నమెట్ పల్లి, కల్లూరు, ధర్మారం, అయిలాపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు లతిక నరేష్, ద్యాగ గంగాధర్, రహీం, లత రమేష్, దొడ రంజిత్ రెడ్డి, రామకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి నాయకులు సత్యనారాయణ, రవీందర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసి, సర్పంచ్ లు, వార్డు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



సిపిఐ సీనియర్ కార్మిక నేత, మాజీ కౌన్సిలర్ మోలానా మృతి

పలు కార్మిక సంఘాల నేతలు నివాళులు సంతాపం



కోరుట్ల, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ బీడీ కార్మిక సంఘ నాయకుడు మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ మోలానా అనారోగ్యంతో మృతి చెందడం పట్ల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి కార్మిక లోకానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటియుసి రాష్ట్ర నేతలు టేకుమల్ల సమ్మయ్య, కడారి రాములు తెలిపారు. కార్మిక నేత మోలానా మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ పార్థివ దేహానికి పూలమాలవేసి ఎర్రజెండా కప్పుతూ జోహార్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బి గోవర్ధన్ సుతారి రాములు,కొక్కుల శాంత, ఎన్నం రాధా, సిపిఐ ఏఐటీయూసీ కార్మిక సంఘాల నేతలు ఇరుగురాల భూమేశ్వర్, ఏస మేని గణేష్, ఎండి ముక్రం, ఎండి ఉస్మాన్, మునుగోరి హనుమంతు, వెన్న మహేష్, రామిల్ల రాంబాబు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నేత చింత భూమేశ్వర్, కవి రచయిత రాస భూమయ్య, కిరణ్, శ్రీనివాస్, అందే వంశీకృష్ణ, మల్లాపురం రాజన్న, ఎద్దండి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు

కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని 7వ వార్డు అర్బన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎంపీ నిధుల నుండి రూ. 3 లక్షలు మంజూరు చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సహకారంతో, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ అనూప్ రావు కృషితో ఈ నిధులు మంజూరవ్వగా, నిధుల మంజూరు పత్రాల ప్రతిని స్థానిక కౌన్సిలర్ గూగుల్ శ్రీకాంత్, వార్డు బీజేపీ ఇన్‌చార్జ్ గుద్దేటి రాజేందర్ లు వార్డు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, డివ్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు లు మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ఎంపీ నిధులను విని యోగించిన ఎంపీగా ముందు వరుసలో నిలిచారన్నారు. కోరుట్ల నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు, దేవాలయాలకు, కమ్యూనిటీ హాళ్లకు, కుల సంఘాలకు ఎంపీ నిధుల ద్వారా నిధులు మంజూరు చేసి అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, కార్యదర్శులు చెట్పెల్లి ఓంప్రకాష్, రాధారపు సత్యనారాయణ, బాల్క ప్రేమ్ సాగర్, యువ మోర్చ అధ్యక్షులు ధమ్మా సంతోష్ పాల్గొన్నారు.



నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర..
జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, అనుమతులు లేకుండా వైద్య సేవలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను డీ ఎం హెచ్ ఓ డాక్టర్ వై. పవిత్ర, డివ్యూటీ డెమో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో ఉన్న వైద్య సదుపాయాలు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వైద్యులు, సిబ్బంది వివరాలను పరిశీలించారు. రోగుల రికార్డుల నిర్వహణ, వారికి అందిస్తున్న చికిత్స, పారిశుద్ధ్య పరిస్థితులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ఆసుపత్రులకు సంబంధించిన రికార్డులను పద్ధతిగా భద్రపరచాలని, సంబంధిత చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నిర్వహించడం, అవసరమైన అనుమతులు లేకుండా సేవలు అందించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.



ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో జిల్లాలు ముందుండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పథకాల అమలుపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనలో ప్రతి జిల్లా మెరుగైన పనితీరు కనబరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విద్య, వీబీజీఆర్ఏఎంజీ, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. పెద్దపల్లి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు శ్రీరాములు, అరుణ శ్రీ పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ఠంగా 100 శాతం ఖర్చు చేయాలని, తద్వారా కేంద్రం నుంచి అదనపు నిధులు పొందే అవకాశం ఉంటుందని సీఎస్ తెలిపారు. పీఎం శ్రీ కింద రూ.538 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం కూడా ఖర్చు కాలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 794 పాఠశాలలు ఈ పథకానికి ఎంపికయ్యాయని, నిధుల వినియోగంతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. ఈ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్షిస్తారని తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరంలో సమగ్ర శిక్ష అభియాన్‌కు రూ.1,763 కోట్లు కేటాయించగా, కేంద్ర వాటా రూ.960 కోట్లు ఉందని, ఇప్పటివరకు రూ.79 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయని వివరించారు. ఈ రెండు పథకాలను వీబీజీఆర్ఏఎంజీతో సమన్వయం చేస్తూ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. పాఠశాల యూనిఫారాలు, విద్యార్థుల కిట్ల పంపిణీలో ఈ ఏడాది జరిగిన జాప్యం పునరావృతం కాకుండా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ బోర్‌వెల్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, అవసరమైన చోట కొత్త బోర్‌వెల్ల ఏర్పాటు పనులను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీని ఏర్పాటు చేసి వారానికోసారి సమావేశం నిర్వహించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. చేతిపంపులు, బోర్ పంపులు, బహిరంగ బావులకు మరమ్మతులు నవంబర్ 15లోగా పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నీటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, దీపావళి సందర్భంగా చేపట్టిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమంలో పూర్తయిన ఇళ్లకు కొత్త లోగోతో స్టిక్కర్లు ఏర్పాటు చేసి వేడుకలను సోషల్ మీడియాలో ప్రచారం చేయాలన్నారు. రెండో విడతలో ఇప్పటివరకు 43 వేల ఇళ్లకే మంజూరు లభించిందని, రెండో విడతలో 2.5 లక్షలు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు పెండింగ్‌లో ఉన్నందున ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఒక్కో ఇంటి నిర్మాణంతో సుమారు 10 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. "మన ఇసుక - మన వాహనం" యాప్‌ను సమర్థంగా వినియోగించి లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని పేర్కొన్నారు. సిమెంట్ బస్తాను రూ.230కు సరఫరా చేయడం ద్వారా ఒక్కో బస్తాపై రూ.100 ప్రయోజనం, మొత్తం సుమారు రూ.50 వేల వరకు లబ్ధి కలిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రయోజనాలు పూర్తిగా అందేలా పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



మూడు కోర్సుల్లో శిక్షణ..

ఉద్యోగ నియామకానికి ఉచిత సహకారం
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
టాస్క్ రీజినల్ సెంటర్‌లో నవంబర్ 18లోగా పేర్ల నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు మూడు విభాగాల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి పర్యవేక్షణలో టాస్క్ సహకారంతో శిక్షణ, ఉద్యోగ నియామక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఉద్యోగ రంగంలో సంస్థలకు అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంపొందించి, శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు పొందేలా ప్లేస్‌మెంట్ సహకారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా డేటా అనలిస్ట్ కోర్సుకు 3 నెలలు, రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సుకు 30 రోజులు, పెగా ఆన్‌లైన్ కోర్సుకు 3 నెలల శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ శిక్షణకు సంబంధించిన కోర్సు ఫీజు, శిక్షణ ఖర్చులు, ఉద్యోగ నియామక సహకారం కోసం ఎలాంటి రుసుము ఉండదని, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.599 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఆసక్తి ఉన్న యువతీ యువకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక ఉన్న టాస్క్ రీజినల్ సెంటర్‌ను సందర్శించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఒక్కో కోర్సుకు 50 మందికి మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని, నవంబర్ 18, 2026తో గడువు ముగుస్తుందని తెలిపారు. శిక్షణ, నమోదు వివరాల కోసం 90595 06807 లేదా 80966 59481 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

విదేశీ భాషల అభ్యాసానికి మైనారిటీ యువతకు ఉచిత అవకాశం

మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్ వెల్లడి
జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ కోర్సులకు ప్రవేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఉన్నత చదువులు, విదేశీ ఉద్యోగాల లక్ష్యంగా ముందుకు సాగుతున్న మైనారిటీ అభ్యర్థులకు 4 విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ అందుబాటులో ఉందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వివరాలు తెలియజేస్తూ, హైదరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషల్లో 45 రోజుల ఫౌండేషన్ కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో విద్యార్హతలకు సంబంధించిన అసలు ధ్రువీకరణ పత్రాలు, స్కానింగ్ వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ ఆధార్ కార్డు, ఇటీవల తీసిన 2 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు అందజేయాల్సి ఉంటుందని వివరించారు. నవంబర్ 10, 2026 చివరి గడువులోగా తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, గోషామహల్, నాంపల్లి, హైదరాబాద్500001 చిరునామాలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కోర్సులకు సంబంధించిన సందేహాలు, ఇతర వివరాల కోసం 04023236112, 9059050062 ఫోన్ నంబర్లలో లేదా directorsmcctelangana gmail.com ఈమెయిల్ ద్వారా పని దినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని జి. రవి కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.



2027 ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

వేములవాడ ప్రభాతవార్త: శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రూపొందించిన 2027 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆవిష్కరించారు. ఒక్కో క్యాలెండర్‌ను రూ.100కు భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇందులో నక్షత్రాలు, ఏకాదశి తిథులు, పండుగ ముహూర్తాలు, ఆలయ సమాచారం, పూజా వివరాలు పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదటి 21 క్యాలెండర్లను ఆయన స్వయంగా కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, డీఈవో ప్రతాప నవీన్ కుమార్, అర్చకులు, వేద పండితులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

8వ తేదీన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీన జిల్లాలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 8వ తేదీన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం నిర్వహణపై జిల్లాలోని ఎంపీడీవో లు, హౌసింగ్ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తయిన ఇళ్ల ముందు గోడలపై మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి అనే లోగో స్టిక్కర్‌ను అతికించాలని, లబ్ధిదారుల వివరాలను రాయాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి ఎదుట లబ్ధిదారుల కుటుంబ సభ్యులందరితో కలిసి దీపం వెలిగించి, ఖిఇందిరమ్మ ఇళ్లుఖి (మొబైల్ యాప్ ద్వారా ఫోటో తీసి, లబ్ధిదారులు లేదా వారి కుటుంబ సభ్యుల సోషల్ మీడియా ఖాతాల్లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీల్లో ఇల్లు నిర్మించకముందు , నిర్మించిన తర్వాత ఉన్న స్థితిని చూపేలా ఒక ఫ్లెక్సీని తయారు చేసి, అందరికీ కనిపించేలా ప్రముఖ ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తమ పరిధిలో పూర్తిగా పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను గుర్తించాలని, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఇంచార్జి హౌసింగ్ పీడీ సాజిద్ తదితరులు ఉన్నారు.

అబ్బాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:

గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అబ్బాపూర్ గ్రామపం చాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మ ధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ వరుణ్ హాస్పిటల్ ప్రముఖ నేత్ర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగింది.ఈ శిబిరంలో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు చేసి,అవసరమైన వారికి మందులు,కంటి అద్దాలను పంపిణీ చేశారు.అలాగే క్యాటరాక్ట్ (శుక్లాలు) ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి, తదువరి శస్త్రచికిత్స ల కొరకు వైద్యులు సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు గాండ్ల స్వప్నరాజు, నిట్టు అంజయ్య,అబ్బాపూర్ గ్రామాల ప్రజలు,వృద్ధులు స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ముగిసిన కళాకారుల మూడు రోజుల రిలే దీక్షలుకళాకారులకు అండగా ఉంటాం.

వారి పక్షాన పోరాటానికి సిద్ధం

డా. వై. అనూప్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



మెట్‌పల్లి పట్టణంలోని పాత శాస్త్రి చౌరస్తాలో ఖాదీ సంస్థ ఎదుట లలిత కళా సమితి, మెట్‌పల్లి పాత తాలూకా ప్రాంత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల రిలే దీక్షలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు పెద్ద సంఖ్యలో కళాకారులు, కళాభిమానులు హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కళాకారుల సమస్యలను పరిష్కరించాలని వక్తలు డిమాండ్ చేశారు.దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వై. అనూప్ రావు మాట్లాడుతూ కళాకారులకు బీజేపీ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు కళాకారులకు మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, కౌన్సిలర్లు బోడ్ల ఆనంద్, ప్రవంతి లింగేశ్వర్, సీపీఐ ఎంఎల్ ప్రతినిధి చింతల భూమేశ్వర్, సామాజికవేత్త రాస భూమయ్య, సీనియర్ న్యాయవాదులు పుప్పాల లింబాద్రి, అలల సత్యనారాయణ తదితరులు సంఘీభావం తెలిపారు.అలాగే మేడిపల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ తదితర మండలాలకు చెందిన కళాకారులు, భజన మండళ్లు, కోలాట బృందాలు, నాట్య మండళ్ల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, కళాసమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, జాయింట్ సెక్రటరీ డీఎల్ఎన్ వర్మ, ఇల్లెందుల కృష్ణమాచారి, అనంతం, లక్ష్మణ్, బండారి గంగారం, జగ్గాసాగర్, రాజారాపు బ్రహ్మయ్య, శ్రీధర్, వంగల భక్తం, కొండా మురళి, తోట గంగారం తదితరులతో పాటు వివిధ ప్రాంతాల కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

ఎస్సీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:




ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహాన్ని ఎంపీడీఓ సీహెచ్. గణేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, రాత్రి భోజన మెనూను పరిశీలించారు. వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసి, ఆహార పదార్థాల నిల్వలను, వాటి గడువు తేదీలను పరిశీలించారు. అలాగే స్టాక్ రిజిస్టర్‌తో పాటు వసతి గృహానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వసతి గృహంలో ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుల్ల రామకృష్ణ, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించవద్దు

మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



వరి ధాన్యం అమ్మకానికి రైతులు దళారులను ఆశ్రయించవద్దని,ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.మండలంలోని ఆత్మకూర్,ఆత్మనగర్, ఏఎస్ఆర్ తండా,మెట్ల చిట్టాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరి ధాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడునని,తేమ శాతం వచ్చే వరకు ధాన్యం ఆరబెట్టాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు సహకరించాలని సూచించారు.ఈకార్యక్రమాల్లో ఆర్.ఐ సంధ్యారాణి, ఏపిఎం అశోక్,సర్పంచ్ లు చిట్యాల రాజారామ్, చిలివేరి విజయ విజయ్ గౌడ్,సుంకెట అరుణ గంగాధర్,ఉప సర్పంచ్ లు కసాడి తిరుపతి,సంపంగి యమున మైసరెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహేష్,సీసీ లు సూరయ్య,అశోక్,మాజీ ఎంపీపీ పాలెపు నీల,నాయకులు ఖుతుబుద్దీన్ పాషా, దుద్దుల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు

ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

.మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



రభీ సీజన్ లో వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో శుక్రవారం కేత్ బచావో అభియాన్‌కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్ తరాలకు ఆస్తులు కూడబెట్టడం కంటే ఆరోగ్యకరమైనపర్యావరణాన్నిఅందించడంఎంతో ముఖ్యమని,నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతిఒక్కరిబాధ్యత,కర్తవ్యమని పేర్కొన్నారు.ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోయే సాగులో నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, నూనెగింజలు,ఇతర ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు.తద్వారా నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ సుంకెట అరుణ గంగాధర్,కోరుట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, ఏపిఎం అశోక్,మండల వ్యవసాయ అధికారి దీపిక,ఏఈఓ నరేష్,రైతులు పాల్గొన్నారు.

నడికుట అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మల్లాపూర్ ప్రభాతవార్త



:మల్లాపూర్ మండలంలోని నడికుట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ మారుతి చిన్నారులకు అక్షరాలు దిద్దించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.చిన్నారుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించి, చిన్న వయస్సు నుంచే విద్యపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వరలక్షి మ్మ, ఇంద్ర, ఆశా వర్కర్ శారద తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

3వ వార్డులో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



: రానున్న మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం వార్డు పరిధిలోని బీసీ హాస్టల్ వద్ద ఉన్న బోర్ పైప్‌లైన్‌తో పాటు పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్‌లైన్లకు ఆయన స్వయంగా దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఎక్కడా నీరు వృథా కాకుండా లీకేజీలను అరికట్టి, వార్డు ప్రజలందరికీ సరిపడా తాగునీరు సజావుగా అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో వార్డులో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నీటి సరఫరాలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

మెట్‌పల్లిలో బంగారు ఆభరణాల చోరీ కేసు ఛేదింపు

స్నేహితుడి ఇంట్లోనే చోరీ.. నిందితుడి అరెస్ట్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలోని రెడ్డి కాలనీలో సుమారు 8 తులాల బంగారు ఆభరణాల చోరీ కేసును మెట్ పల్లి పోలీసులు శుక్రవారం ఛేదించారు. చైతన్య నగర్‌కు చెందిన ఇందూరి నవీన్ (26) ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మెట్ పల్లి ఎస్హై కిరణ్ కుమార్ వివరాల మేరకు రెడ్డి కాలనీకి చెందితన స్నేహితుడు తలారి అభినవ్ ఇంటికి తరచూ వెళ్లే నవీన్, బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను గమనించి అక్టోబర్ 3న అదును చూసి దొంగిలించాడు. అనంతరం మణప్పురం గోల్డ్ లోన్స్‌లో మూడు విడతలుగా తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులను అప్పులు చెల్లించడంతో పాటు విలాసాలకు ఖర్చు చేశాడు.బాధితురాలు తలారి లావణ్య ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నవంబర్ 6న నవీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంగారం తాకట్టు పెట్టేందుకు ఉపయోగించిన సెల్‌ఫోన్, రశీదులు, స్టేట్‌మెంట్లను స్వాధీనం చేసుకొని నిందితుడిని మెట్‌పల్లి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్హై పి. కిరణ్ కుమార్ తెలిపారు

ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్ వరప్రసాద్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఫకీర్ కొండాపూర్, యామాపూర్, ఎర్రాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ వరప్రసాద్ స్థానిక సర్పంచులు రాజేష్, కనుక నగేష్, రచనలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించడం ద్వారా రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏపీఎం, మహిళా సంఘాల సభ్యులు, సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రజాప్రతినిధులు ,అధికారులు ప్రారంభించారు .మండలంలోని నారెడ్డిపల్లె, కందికట్కూర్, కిష్టారావుపల్లె ,గూడెంపల్లె, చిక్కుడువానిపల్లె, తెనుగువానిపల్లె,ఇల్లంతకుంట, తాళ్లపల్లె గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం,ఐకేపీ ఏపీఎం కుమారస్వామి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు,ఏవో ప్రవీణ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాస తిరుపతి, డైరెక్టర్ అనిల్,ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామస్వామి,ఐకేపీ సీసీలు రాజేశ్వరి, రామచంద్రారెడ్డి, విటల్ రెడ్డి,వెంకన్న,రామచంద్రం,జిల్లా అధ్యక్షురాలు కట్ట సౌమ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పసుల వెంకన్న,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,ఆయా గ్రామాల ఉపసర్పంచులు,రైతులు పాల్గొన్నారు

ఘనంగా జిల్లా యువజన ఉత్సవాలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: జిల్లా కేంద్రంలో జిల్లా యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం సిరిసిల్ల మినీ స్టేడియంలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎ రాందాస్ ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు నిర్వహించారు . కల్చరల్ ట్రాక్ సాంస్కృతిక పోటీలలో జానపద నృత్యాలు శాస్త్రీయ సంగీతం , కవిత్వం పెయింటింగ్, పోస్టర్ మేకింగ్ నుకడ్ నాటక్, పి పి టి ఛాలెంజ్ ట్రాక్ టెక్నాలజీ ఇన్నోవేషన్ అండ్ ఫ్యూచర్ రెడీ నెస్ అనే అంశం ద్వారా పి పి టి ఛాలెంజ్ ట్రాక్ నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ జిందం కళా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడెపు చంద్రకళ ,జిల్లా అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీస్ అధికారి నిర్మల అలాగే ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ స్వప్న, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి సురేష్ , జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంత్ . తదితరులు పాల్గొన్నారు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా టి జి జి డి ఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్స వం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు.నూతన జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ నాగార్జున చక్రవర్తిప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సంతోష్ చారికోశాధికారిగా డాక్టర్ సంతోష్ కుమార్ చీకోటిఉపాధ్యక్షులుగా డాక్టర్ జె. నాగన్న, డాక్టర్ ఈ. బాబు, డాక్టర్ ఎ. సాధజనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ ఆర్. శ్రీనివాస్, డాక్టర్ జె. కాశీనాథ్, డాక్టర్ ఎస్. దీప్తిల తో పాటు జాయింట్ సెక్రటరీలు మరియు కార్యనిర్వాహక సభ్యులు కూడా తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా డాక్టర్ సుమన్ మోహన్ రావు వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వైద్యుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, వైద్యుల ఐక్యత మరియు ప్రభుత్వ వైద్య సేవల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాకంచారు

ఫోన్‌పే 10వ వార్షికోత్సవం పేరుతో సైబర్ మోసాలు

దీపావళి ఆఫర్లంటూ నకిలీ లింకులు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

దీపావళి పండుగను ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారు. ఫోన్‌పే 10వ వార్షికోత్సవం పేరుతో ప్రత్యేక బహుమతులు, నగదు రివార్డులు, దీపావళి గిఫ్ట్‌లు అందిస్తామంటూ నకిలీ లింకులను సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.ఈ లింకులను క్లిక్ చేస్తే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి వివరాలను సేకరించి ఖాతాల్లోని డబ్బును కాజేసే ప్రమాదం ఉంది. బహుమతులు వచ్చాయనే ఆశతో తెలియని లింకులను తెరవడం, అపరిచితులకు ఓటీపీ, యూపీఐ పిన్ చెప్పడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దు. ఫోన్‌పే రివార్డు పేరుతో వచ్చే నకిలీ సందేశాలను నమ్మవద్దు. ఓటీపీ, యూపీఐ పిన్ ఎవరికీ చెప్పవద్దు. డబ్బులు పొందడానికి యూపీఐ పిన్ నమోదు చేయాల్సిన అవసరం లేదని గుర్తించాలి. అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.పండుగ ఆనందం సైబర్ నేరగాళ్ల చేతిలో ఆవిరి కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఆశకు పోయి ఆన్‌లైన్ మోసాల బారిన పడవద్దు.. జాగ్రత్తే అసలైన రక్షణ

అలుగునూర్‌లో బాణసంచా దుకాణాలపై అధికారుల కొరడా! భద్రతా నిబంధనలు బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తప్పవులైసెన్సుల తనిఖీ.. అగ్నిప్రమాదాల నివారణపై హెచ్చరికలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

దీపావళి పండుగ వేళ బాణసంచా విక్రయాల్లో నిరక్ష ్యం వహిస్తే ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గుర్తించిన అధికారులు అలుగునూర్‌లోని బాణసంచా దుకాణాలపై తనిఖీలు చేపట్టారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సురేందర్, జలీల్ ఖాన్, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో దుకాణాల లైసెన్సులు, అనుమతి పత్రాలను పరిశీలిస్తూ భద్రతా ప్రమాణాల అమలుపై ఆరా తీశారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా నిల్వలు చేయవద్దని, అనుమతించిన ప్రాంతాల్లోనే విక్రయాలు సాగించాలని హెచ్చరించారు. రహదారులపై దుకాణాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమా?పండుగ పేరుతో ఇష్టారాజ్యంగా బాణసంచా విక్రయాలు జరిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వ్యాపారులు లాభాల కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. నిబంధనల అమలులో నిరక్ష ్యం వహించే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఛార్జింగ్ కేబుల్ రూపంలో మృత్యువు.. 10 నెలల పసికందు బలి

!ఆడుకుంటూ విద్యుత్ షాక్‌కు గురై చిన్నారి మృతి

తల్లిదండ్రుల గుండెలవిసే రోదనలు.. గ్రామంలో విషాదఛాయలు



వెల్గటూరు ప్రభాత వార్త:

అమ్మా.. నాన్నా అంటూ ఇంకా మాటలు కూడా రాని ఆ పసికందును విద్యుత్ రూపంలో మృత్యువు కబళించింది. ఇంట్లో తల్లిదండ్రుల కళ్లముందే ఆడుకుంటూ సందడి చేసిన 10 నెలల చిన్నారి క్షణాల్లోనే విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది.జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో శుక్రవారం ఈ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాదారిపేట గ్రామానికి చెందిన విభూది తిరుపతి, లలిత దంపతులు బతుకుదెరువు కోసం రాజారాంపల్లికి వచ్చి నివాసం ఉంటున్నారు. వీరి 10 నెలల కుమార్తె ఆద్య (అమ్ములు) ఇంట్లో ఆడుకుంటూ ఛార్జింగ్‌కు పెట్టిన విద్యుత్ కేబుల్‌ను పట్టుకోవడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురైంది.ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చిన్నారిని కేబుల్ నుంచి దూరం చేసి ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే దురదృష్టవశాత్తూ మార్గమధ్యంలోనే చిన్నారి ప్రాణాలు విడిచింది.నిన్నటివరకు తమ ఒడిలో ఆడుతూ, ఇంటినిండా నవ్వులు పూయించిన చిన్నారి ఇక లేదన్న నిజాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. బిడ్డను కోల్పోయిన తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా, తండ్రి రోదనలు చూపరులను కలచివేశాయి. ఆ చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సిరిసిల్ల వార్త

గంభీరావుపేట ఎస్సైగా బాలరాజు

గంభీరావుపేట/ముస్తాబాద్ ప్రభాత వార్త:



గంభీరావుపేట మండల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా బాలరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.రామయము పేటలో విధులు నిర్వహిస్తున్న బాలరాజు బదిలీపై గంభీరావు పేట కు వచ్చారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై బాలరాజు మాట్లాడుతూ మండలంలోశాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ప్రజలకు పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలు,అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

ఎల్ ని నో పరిస్థితుల నేపథ్యంలో కూలీలకు విస్తృతంగా పనుల కల్పన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లోఎల్ ని నో ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని,ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించేందుకు మేట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ శిక్షణలో పనుల కొలతలు,కూలీలకు రోజుకు రూ.308 గిట్టుబాటు అయ్యేలా పనులు చేపట్టడం,పని ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా బ్యాంకుల ద్వారా కూలీలకు చెల్లింపులు జరిపే విధానం,చెల్లింపుల్లో ఎదురయ్యే సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై మేట్లకు వివరించారు.ఎల్ ని నో ప్రభావంతో వ్యవసాయ పనులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితుల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించడమే శిక్షణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో శశికళ,ఏపీఓ చంద్రయ్య,ఈసీ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్లు హరీష్,పుష్పలతతో పాటు మండలంలోని అన్ని గ్రామాల మేట్లు పాల్గొన్నారు.

అంకిరెడ్డిపల్లిలో మహిళా సంఘ భవనం, కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




.తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి,అలాగే భవనం వద్ద నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్లకు భూమి పూజ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తంగళ్ళపల్లి మండల ఎంపీడీవో రమేష్,ఎంపీఓ మీర్జా,పంచాయతీ రాజ్ ఏఈ మహేష్,వర్క్ ఇన్‌స్పెక్టర్ వేణు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మహిళా సంఘ భవనం,కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణం పూర్తయితే మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.పనులను నాణ్యతతో,వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సలీం,మహిళా సంఘ అధ్యక్షురాలు బోయిని సమత,తొత్తుల గాయత్రి,వార్డు సభ్యులు పోచంపల్లి రంగయ్య,మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అత్తను ఇంట్లోంచి గెంటేసిన కోడలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ కు చెందిన నార్నేని కౌసల్య (75)అనే వృద్ధ అత్త తన కోడలు పద్మ పోషణ, వైద్య ఖర్చులు పెట్టక కొట్టి ఇంట్లోంచి గెంటి వేసిందని జగిత్యాల జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది కాగా శుక్రవారం సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులతో వెళ్లి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ అత్త సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో తన గోడు విలేకరులకు వినిపించారు.తన మరణించిన భర్త కిషన్ రావు పేరిట ఉన్న భూములను నా కోడలు పద్మ అక్రమంగా తన పేరిట పట్టా చేయించుకొని నన్ను పోషించాలని కోరితే నా కోడలు పద్మ, మనుమడు వాసురావులు కొట్టి ఇంట్లోంచి వెళ్ళగొట్టారని, నా కోడలు నా ఇంటిలో నన్ను ఉంచుకొని నన్ను పోషిస్తూ ప్రతి నెలా రూ. 10 వేలు పోషణ వైద్య ఖర్చులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, నా మరణించిన భర్త కిషన్ రావు పేరిట అక్రమంగా చేయించుకున్న భూముల పట్టా రద్దు చేసి తన పేరిట మార్పించాలని సీనియర్ సిటిజెన్స్



అసోసియేషన్ ను ఆశ్రయించి ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా తన కోడలు, మనుమడి పై కేసు నమోదు చేశారని, ఎస్పీ కి సైతం ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ అత్త విలేకరుల ముందు ఏడుస్తు చెప్పింది. ఆ వృద్ధ అత్త వెంట ఆమె బంధువులు, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, చట్టం కాన్సిలియేషన్ అధికారులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, తదితరులున్నారు.

బీర్‌పూర్‌లో ఘనంగా రైతు అవగాహన సదస్సు..

ఆధునిక సాంకేతికతపై ప్రత్యేక శిక్షణ



బీర్ పూర్ ప్రభాత వార్త .జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఎఫ్‌పీఓ, రూటాగ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా చర్చించారు. సదస్సులోని ప్రధాన ముఖ్యాంశాలు చేపల పెంపకం ప్రోత్సాహం: చేపల పెంపకాన్ని చేపట్టే ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని, ఒక్కో యూనిట్‌కు రెండు లక్షల యాభై వేల రూపాయల వరకు రుణం మంజూరు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. డ్రోన్ మరియు భూసార పరీక్షలు: వ్యవసాయంలో పురుగుల మందులు, ఎరువుల పిచికారీ కోసం సంఘం పరిధిలో డ్రోన్ అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే భూసార పరీక్షలు చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. స్మార్ట్ మోటార్ మీటర్లు: రైతుల సౌలభ్యం కోసం స్మార్ట్ మోటార్ ఆపరేటింగ్ మీటర్లను అందుబాటులో ఉంచామని, అవసరమైన వారు సంఘాన్ని సంప్రదించాలని సూచించారు. సాగు విధానాలపై అవగాహన: కూరగాయల సాగు, లాభసాటి పంట మార్పిడి విధానాలు మరియు ఖిసేతి బచావో అభియాన్‌ఖి (భూమి సంరక్షణ) ఆవశ్యకతపై రైతులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా మేనేజర్ దిలీప్, ఉద్యానవన శాఖాధికారి లతా, వ్యవసాయాధికారి తిరుపతి, ఏపీవో వినోద్ , శిరీష ,చేపల పెంపక సలహాదారు సాయి కృష్ణ, కేడీసీసీ తుంగూరు బ్రాంచ్ మేనేజర్ లక్ష్మి, కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ హనుమంతరావు, పాక్స్ కొల్వాయి అధ్యక్షులు నవీన్ రావు, బీర్‌పూర్ గ్రామ సర్పంచ్ హరీష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, సంఘం పాలకవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు సదస్సును విజయవంతం చేశారు.

అన్నదాతలకు అండగా వ్యవసాయ అధికారుల విశేష కృషి..

కేతు బచావో అభియాన్, ఎలోనినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం..



బీర్ పూర్ ప్రభాత వార్త.అన్నదాతలకు కష్టకాలంలో అండగా నిలుస్తూ, భవిష్యత్ సంక్షోభాల నుంచి కాపాడేందుకు వ్యవసాయ అధికారులు చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయం. ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు నష్టపోకుండా ఉండేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో ముందుండి అవగాహన కల్పిస్తున్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ సొసైటీ ఆవరణలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో అధికారులు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులపై దిశానిర్దేశం చేశారు. అధికారులు ఇస్తున్న కీలక సూచనలు: ఖేత్ బచావో అభియాన్ నేల తల్లి రక్షణ: భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ, జీవ ఎరువుల (పీఎస్‌బీ, రైజోబియం, ట్రైకోడెర్మా) వినియోగాన్ని పెంచాలని అధికారులు సూచించారు. వరి కొయ్యలను కాల్చకుండా భూమిలోనే కుళ్ళింపజేసే పద్ధతులను వివరించారు.ఎల్ నినోపై అప్రమత్తత ఆరుతడి సాగు: వర్షాలు తక్కువగా కురిసి భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు బావుల్లోని నీటి లభ్యతను బట్టి మాత్రమే నాట్లు వేసుకోవాలని లేదా ఆరుతడి పంటల వైపు మళ్లాలని కోరారు. పెసర్లు, మినుములు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు, కుసుమ సాగుతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్న ఆయిల్ పామ్ సాగు చేయాలని అవగాహన కల్పించారు. జల సంరక్షణ అదనపు ఆదాయం: నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్లు తవ్వుకోవాలని తెలిపారు. దీనితో పాటు చేపల పెంపకం, పశుగ్రాస సాగులో అందుతున్న సబ్సిడీల గురించి వివరించి రైతులను ప్రోత్సహిస్తున్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న మండల వ్యవసాయ అధికారి తిరుపతి, ఏఈఓ వినోద్ ,శిరీష,జిల్లా ఉద్యానవన అధికారి మరియు సిబ్బంది యొక్క సేవలను స్థానిక రైతులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అయ్యోరీ వినోద్, పాదం ప్రవళిక, సీఈవోలు తిరుపతి, రాజేందర్, పీఏసీఎస్ బీర్‌పూర్, కొల్వాయి చైర్మన్లు రామచంద్రరావు, నవీన్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వైస్ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

పిల్లల ఆరోగ్యం,పౌష్టికాహారంపై తల్లులకు అవగాహన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 2లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ కట్ట రాజేందర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లులు ప్రతి నెలా తమ పిల్లల బరువు,ఎత్తులను కొలిపించి వారి పెరుగుదల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని సూచించారు.అలాగే గర్భిణీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు.సమావేశం అనంతరం 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు ఖిటిహెచ్ఆర్ఖిపంపిణీ చేశారు.అలాగే సీబీఈ ఈవెంట్ లో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన ఒక బాలుడికి ఘనంగా అక్షరాభ్యాసం జరిపించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట రాజేందర్,ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, గ్రామ కార్యదర్శి హుమేరా,మాజీ ఎంపీటీసీ కర్నే భూమారెడ్డి,అంగన్వాడి టీచర్లు సంకోజు పద్మారాణి,జమున,ఆశా కార్యకర్త హేమలతతో పాటు గర్భిణీలు,బాలింతలు,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

ప్రజావాణి దరఖాస్తుకు స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



సోమవారం ప్రజావాణిలో హస్నాబాద్ సర్పంచ్ దమ్మ రాజమ్మ, జగిత్యాల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత, రమేష్ రావు ప్రజలతో కలిసి ఇచ్చిన దరఖాస్తుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వెంటనే స్పందించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చి, గ్రామ, వార్డు ప్రజల సమక్షంలో నిజామాబాద్ పాత రహదారి జాతీయ రహదారి16 పక్కన 1598 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిగా హద్దులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సర్వేయర్ రాజు, జీపిఓ లు రాజేందర్, రాజ్ కిషన్, డి. మల్లారెడ్డి, రమేష్ రావు, గంగాధర్, దామోదర్ రావు, నవీన్, భగవంత రావు, ప్రశాంత్, సురేష్, లక్షణ్ రావు, జితేందర్, సాయి, రవి, సుగుణాకర్, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన కలెక్టర్ కు , రెవెన్యూ సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో మోడల్ స్కూల్ విద్యార్థినుల సత్తా

రాష్ట్ర స్థాయి పోటీలకు కృష్ణిక, వైష్ణవి ఎంపిక

జగిత్యాల అర్బన్, ప్రభాత వార్త:



32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ - 2026 పోటీలలో జగిత్యాల మోడల్ స్కూల్ విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. జూనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన పెరాల కృష్ణిక, వైష్ణవి రూపొందించిన విజ్ఞాన నమూనా (సైన్స్ ప్రాజెక్ట్) జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో, వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఘనంగా ఎంపికయ్యారు. చిన్న వయసులోనే సైన్స్‌పై మక్కువ, పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ఆలోచనలతో అద్భుత ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

లూసియానా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్లకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

సమాజంలోని వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి లూసియానా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్,ఇంటర్నేషనల్ అవార్డులను అందజేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ తెలిపారు. అర్హత,ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ లోపు 9491322556 నెంబర్‌కు తమ దరఖాస్తులను పంపించాలని కోరారు.ఎంపికైన అభ్యర్థులకు అవార్డు,మెడల్,సర్టిఫికెట్లను ఈ నెల 13న దేశ రాజధాని న్యూఢిల్లీలో,అలాగే 29న కోల్‌కతాలో నిర్వహించే ప్రదానోత్సవ కార్యక్రమాల్లో బహుకరిస్తామని ఆయన వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

మేయర్ కొలగాని శ్రీనివాస్

కోతి రాంపూర్, అల్కాపురి ప్రాంతాల్లో గల్లీ గల్లీలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్న మేయర్.

ప్రధాన డంపింగ్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

కరీంనగర్,ప్రభాతవార్త



:ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గనిర్దేశంతో "డివిజన్ బాట... మేయర్ మాట" శ్రీకారం చుట్టామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో బాగంగా శుక్రవారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సరికొత్త కార్యక్రమాన్ని 9 వ డివిజన్ లో లాంచనంగా ప్రారంభం చేశారు. డివిజన్ లోని కోతిరాంపూర్, అల్కాపురి ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ పాడిశెట్టి వసంత లక్ష్మీ భూమయ్య, అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. .. గల్లీ గల్లీలో పాదయాత్ర: ఉదయం స్థానిక కార్పొరేటర్ పాడిశెట్టి వసంత లక్ష్మీభూమయ్యతో కలసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డివిజన్‌లోని వీధులన్నీటిలో పాదయాత్ర చేశారు. ఇంటింటికి వెళ్తూ... మహిళలు, స్థానిక ప్రజలను నేరుగా కలిశారు. స్థానికంగా ఎదుర్కుంటున్న రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుధ్యం లాంటి తదితర సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో ప్రజలు దృష్టికి తెచ్చిన స్థానిక డ్రైనేజీ, రోడ్ల సమస్యలను తనిఖీ చేశారు. పలు కాలనీలలో దెబ్బతిన్న రోడ్లు, శిథిలమై ఉప్పొంగుతున్న మురుగు కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్యల పరిష్కార దిశగా ఇంజనీరింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత సమస్య పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి... సరైన లెవల్స్ తో పనులు చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. .. ప్రతి 10 రోజులకు ఒక డివిజన్:కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆలోచన మార్గనిర్దేశం ప్రకారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి పది రోజులకు ఒక డివిజన్ లో " డివిజన్ బాట... మేయర్ మాట" కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...: "కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆలోచనల మేరకు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేలా " డివిజన్ బాట.. మేయర్ మాట" కు నాంది పలికామని తెలిపారు. ప్రతి 10 రోజులకు ఒక డివిజన్ చొప్పున నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో పర్యటించేలా ప్రణాళిక వేశామని తెలిపారు. ప్రజల సమస్యల ప్రాధాన్యతగా డివిజన్లను ఎంపిక చేసి... నేరుగా ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు. ప్రజలు మా దృష్టికి తెచ్చిన సమస్యను త్వరగా పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు చేసి... సమస్య తీవ్రతను బట్టి క్షేత్రస్థాయిలో తగిన నిర్ణయాలు తీస్కుంటామని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో 9 వ డివిజన్ కోతిరాంపూర్, అల్కాపురి ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నామని తెలిపారు. దృష్టికి తెచ్చిన సమస్యల ప్రజలకు హామీ ఇచ్చి... వాటి పరిష్కారం దిశగా ఇంజనీరింగ్ అధికారులు సిబ్బందికి ఆదేశించామని తెలిపారు. సంబంధిత డివిజన్ లో ప్రజలకు తీవ్ర సమస్యగా మారిన డంపింగ్ యార్డు ను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్య స్థానిక ప్రజలను గత 40 ఏళ్ళుగా పట్టిపీడిస్తుందని...కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సూచన... ఇచ్చిన మాటకు కట్టుబడి డంపుయార్డు సమస్యకు స్వచ్ఛ్ భారత్ మిషన్ స్కీంలో 17 కోట్లు కేటాయించి బయోమైనింగ్ ప్రక్రియ చేపడుతామని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం రాబోయే సంవత్సరా కాలంలో డంపుయార్డు సమస్యను తొలగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో స్వచ్ భారత్ మిషన్ స్కీంలో అదనంగా మరో 20 కోట్లు తెస్తామన్నారు. ఇప్పటికే యూసిఎఫ్ స్కీంలో డంపింగ్ యార్డు కు 80 కోట్లు కేటాయించామన్నారు. ప్రస్తుతం ఉన్న చెత్తతో పాటు వచ్చే చెత్తను కూడ ప్రాసెసింగ్ పద్ధతిలో ప్రక్షాళన చేస్తామని... త్వరలోనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు కొంత సంయమానం పాటించాలని సూచించారు. డంపింగ్ యార్డు బర్నింగ్ సమస్యకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించి... చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. డివిజన్ బాట... మేయర్ మాట కార్యక్రమంలో నగర ప్రజల సమస్యలకు సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపిస్తామన్నారు. కరీంనగర్ నగరాన్ని ఇచ్చిన మాట ప్రకారం... పరిశుభ్రతలో అభివృద్ధి లో ముందు వరసలో నిలుపుతామని... ఆ దిశగా మా పాలకవర్గం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణుమాధవ్, డీఈ దేవేందర్ రెడ్డి, ఏఈ భీంవర్ధన్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, ఎస్సై శ్రీధర్, డివిజన్ ప్రజలు, సిబ్బందికి పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, ..5,000/ జరిమానా విధిస్తూ కరీంనగర్ ఫ్యామిలీ కోర్టు అండ్ ఱజు అదనపు డిస్ట్రిక్ట్ !! సెషన్స్ జడ్జి తీర్పు వెలువరించారు.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ గ్రామంలో 2020 నవంబర్ 21న ఈ ఘటన చోటుచేసుకుంది.కార్ఖానాగడ్డకు చెందిన నిందితుడు సయ్యద్ అఫ్జల్ హుస్సేన్ (49), తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో మహమ్మద్ అలీ పాషా అనే వ్యక్తిపై కక్ష పెంచుకున్నాడు. బొమ్మకల్ వైన్ షాప్ వద్ద మహమ్మద్ అలీ పాషా మద్యం సేవిస్తుండగా, నిందితుడు అఫ్జల్ హుస్సేన్ ఆటో ట్రాలీలో రెండు కత్తులతో వచ్చి తీవ్రంగా పొడిచి దారుణంగా హత్య చేశాడు. తీవ్ర గాయాల కారణంగా బాధితుడు ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.ఈ ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 359/2020, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు.విచారణ, శిక్ష వివరాలు:కేసు విచారణ (ఎస్ సీ . నంబర్ . 471/2021): పోలీసుల దర్యాప్తులో ఏ 1 సయ్యద్ అఫ్జల్ హుస్సేన్ మాత్రమే హత్యకు పాల్పడినట్లు ఆధారాలతో సహా నిరూపించబడింది. (ఏ 2, ఏ 3 ల ప్రమేయం లేదని తేలింది). నేరం రుజువు కావడంతో గ ఱజు అదనపు డిస్ట్రిక్ట్ !! సెషన్స్ కోర్టు నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు ..5,000/ జరిమానా విధించింది.ప్రత్యేకత: 2026 సంవత్సరంలో కరీంనగర్ కమిషనరేట్ కోర్టు వర్టికల్ ద్వారా సాధించిన 27వ శిక్ష ఇది.అభినందనలు పొందిన అధికారులు !! సిబ్బంది:ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వ్యవహరించిన సి డీ ఓ ఎన్ రాజేందర్ తోపాటు అధికారులకు సీసీఆర్బీ ఏసీపీ అభినందనలు తెలిపారు.

కరీంనగర్‌లో గడువు ముగిసిన బాణసంచా దందా

: పట్టించుకోని యంత్రాంగం, నిట్టూరుస్తున్న వినియోగదారులు!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



దీపావళి పండుగ వచ్చిందంటే చాలు కరీంనగర్ నగరం రంగురంగుల కాంతులతో, సందడితో నిండిపోతుంది. కానీ, పటాకుల మార్కెట్‌లో మాత్రం అక్రమాల చీకట్లు కమ్ముకున్నాయి. నిబంధనలను పక్కనబెట్టి కాలంచెల్లిన (ఎక్స్‌పైర్ అయిన) బాణసంచాను విచ్చలవిడిగా విక్రయిస్తున్నా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పుట్టగొడుగుల్లా దుకాణాలు.. యథేచ్ఛగా నిలువుదోపిడీ!గత ఏడాదితో పోలిస్తే ఈసారి కరీంనగర్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో పటాకుల దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిలుస్తున్నాయి సరైన అనుమతులు, కనీస భద్రతా ప్రమాణాలు లేకున్నా తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసి వ్యాపారం సాగిస్తున్నారు.ఇష్టం వచ్చిన ధరలు: సూచించిన ఎంఆర్‌పీ ధరకు, అమ్ముతున్న ధరకు అసలు సంబంధమే ఉండటం లేదు. పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని వ్యాపారులు అడిగినంత ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వినియోగదారులకు దాపురించింది.నాణ్యత శూన్యం: గతేడాది కొనుగోలు చేసిన బాణసంచాలో సగానికి పైగా పేలలేదని, వేల రూపాయల సొమ్ము బూడిదలో పోసిన పన్నీరైందని వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తనిఖీలు శూన్యం.. ఎవరికి లాభం?బాణసంచా నిల్వలు, వాటి తయారీ తేదీలు, గడువు ముగిసిన సరుకుపై రెవెన్యూ, ఫైర్, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ కరీంనగర్‌లో ఈ తనిఖీలు నామమాత్రంగా కూడా జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.పాత సరుకు రీప్యాకింగ్: ఏళ్ల తరబడి గోదాముల్లో మూలుగుతున్న పాత బాణసంచాను కొత్త ప్యాకింగ్‌లలోకి మార్చి లేదా పాత నిల్వలనే నేరుగా మార్కెట్‌లోకి దించుతున్నారు.తడిసిపోయిన పటాకులు: సక్రమమైన నిల్వ వసతులు లేక తేమక్కిన బాణసంచాను విక్రయించడంతో పేల్చే సమయంలో అవి ఫెయిల్ అవుతున్నాయి.వినియోగదారుల వాదన: "మా డబ్బులకు విలువేదీ?""గతేడాది వేల రూపాయలు పెట్టి పటాకుల బాక్స్ కొంటే అందులో సగం చిచ్చుబుడ్లు, క్రాకర్స్ అసలు వెలగనే లేదు. షాపు నిర్వాహకులను అడిగితే మాకేం సంబంధం అంటున్నారు. అధికారులైనా తనిఖీలు చేసి నాణ్యమైన బాణసంచా అందుబాటులో ఉండేలా చూడాలి."!! స్థానిక వినియోగదారురు కోరుతున్నారు తక్షణమే చర్యలు అవసరం!ప్రజా భద్రతను దృష్ట్యా అధికారులు వెంటనే మైదానంలోకి దిగి తాత్కాలిక దుకాణాల్లో సడన్ తనిఖీలు చేపట్టాలి.ఎక్స్‌పైరీ అయిన బాణసంచాను విక్రయిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసి, సరుకును జప్తు చేయాలి.ప్రదర్శించే ధరల పట్టికలు నిర్బంధం చేసి, దోపిడీకి చెక్ పెట్టాలని కోరుతున్నారు పండుగ వేళ సంతోషంగా గడపాల్సిన సామాన్యుడి జేబుకు చిల్లు పడకుండా, ప్రమాదాలు జరగకుండా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందిస్తుందో లేదో వేచి చూడాలి!

కరీంనగర్ వార్త

జూడో పోటీలను ప్రారంభించిన నగర మేయర్.

కరీంనగర్ ప్రభాతవార్త



:క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా పేరును నలుదిశలా చాటాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కేలో ఇండియా లో భాగంగా కరీంనగర్‌లోని ప్రభుత్వ క్రీడా పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలబాలికల జిల్లా సబ్‌జూనియర్ జూడో పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా జూడో లాంటి మార్షల్ ఆర్ట్స్ అమ్మాయిల ఆత్మరక్షణకు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. క్రీడాకారులు కోచ్ ల నుంచి మంచి మెలుకువలు నేర్చుకొని, ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని చాటుతూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ సాధవేణి వినయ్ కుమార్, అసోసియేషన్ కార్యదర్శి దామోదర్, వైస్ ప్రెసిడెంట్ గొరై శ్రీనివాస్ క్రీడా పాఠశాల నిర్వాహకులు, జూడో అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



కొత్తపల్లి, ప్రభాతవార్త

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కొత్తపల్లి నివాసులైన బొద్దుల గీతాంజలి రాజు లు మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు స్కీం లో సొంత ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించగా కొత్తపల్లి 17వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై గీతాంజలి రాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అర్బన్ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక హనుమంత రెడ్డి సీనియర్ నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జ్ భూస వీరేశం కొత్తపల్లి బీసీ సెల్ అధ్యక్షులు సంగేమ్ మునిందర్ కాంగ్రెస్ నాయకులు బైరి మహేష్ పొన్నం భూమా గౌడ్ గోనె రవీందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

20వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.31 లక్షలతో పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కరీంనగర్, ప్రభాతవార్త :

నగర అభివృద్ధిలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 20వ డివిజన్‌లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.రూ.31 లక్షలతో పనులురేకుర్తి పరిధిలోని ధర్మపురి కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.31 లక్షలతో చేపట్టనున్న పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ పర్వతం మల్లేశంతో కలిసి వారు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఈ పనులు దోహదపడనున్నాయి. కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చత్తీస్‌ఘడ్-తెలంగాణ సరిహద్దుల్లో.. మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం..

711 గ్రేనేట్ లాంచర్ సెల్స్ లభ్యం..

ఉల్లిక్కిపడ్డ పోలీస్ యంత్రాంగం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

దేశంలో ఏ అంతర్గత శక్తుల వల్ల దేశ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకూడదన్న భారత ప్రభుత్వం దృడ సంకల్పంతో దేశంలోని మావోయిస్టు నక్సల్స్ ప్రభావిత 16 రాష్ట్రాలతో కలిసి నిర్ధిష్టమైన ప్రణాళికతో రెండన్నర సంవత్సరాల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ ఆపరేషన్ -1, కగార్ ఆపరేషన్ -2తో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని ముప్పెట దాడులు చేయడంతో వందలాది మంది మావోయిస్టులు మృత్యువాత చెందగా, వేలాది మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయినప్పటికి.. అన్నలు మాత్రమే బయటకు వచ్చారు.. ఆర్థిక మూలాలు, ఆయుద సంపత్తి అడవుల్లోనే ములుగుతున్నాయి. గత 8 మాసాలుగా 2026 మార్చి 31 తర్వాత భారత ప్రభుత్వం సిఆర్‌పిఎఫ్, కోబ్రా, స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలను యధావిధిగా దండకారణ్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో డంపులో గుర్తించే కార్యక్రమంలో కసరత్తు చేస్తుంది. ఈ కోవాలోనే శుక్రవారం రాత్రి చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా తడఫా అటవి ప్రాంతంలోని చత్తీస్‌ఘడ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్టల సమీపంలో పోలీస్ బలగాలకు భారీ డంపును గుర్తించారు. వందలాది మంది పోలీసులు అష్టకష్టాలు పడి ఆయా గ్రామాల ప్రజల సహకారంతో డంపు నుండి మావోయిస్టులు దాచి ఉంచిన 711 బ్యారల్ గ్రానేట్ లాంచర్ సెల్స్‌ను భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. గడిచిన ఆరు మాసాల కాలంలో నాలుగు, ఐదు చోట్ల డంపులు దొరికిన అంతంత మాత్రంగానే లభించాయి. పోలీస్ భద్రత బలగాల ఉన్నతాధికారులకు రెండు రోజుల క్రితం విశ్వాసనీయ సమాచారం మేరకు 196వ బెటాలియన్, 204 కోబ్రా బెటాలియన్ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో ఆ భారీ డంపు బయటపడింది. ఈ క్రమంలో అడవిలో రహస్యంగా దాచి ఉంచిన డంపులో ఇంత పెద్దమొత్తంలో పేలుడు పదార్థాలను గుర్తించడం నిపుణులైన పోలీస్ అధికారుల చేత మార్గదర్శకాలను పాటిస్తూ వాటిని భూమి నుండి వెలికితీయడం జరిగింది. దీనితో పోలీస్ భద్రత బలగాలు ఒక్కసారిగా ఉల్లిక్కిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం పూర్తయిపోయిందని తక్కువ సంఖ్యలో అధినేతలు, మరికొంత సంఖ్యలో అడప దడప పలు రాష్ట్రాల పరిధిలో లొంగిపోకుండా ఉన్నారని, వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఏ సహకారంతో నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తూనే ఉంది. మరికొంత మంది మావోయిస్టు ఆగ్రనేతలు దండకారణ్యాన్ని వదిలిపెట్టి పాలక ప్రభుత్వాల ముందు లొంగిపోకుండా జనజీవన స్రవంతిలో కలిసి ఎదో ఒకచోట ఉపాధి మార్గాలు సంపాదించుకుని జీవిస్తున్నట్లు భద్రత బలగాల ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏదిఎమైనప్పటికి 50 సంవత్సరాల మావోయిస్టు పార్టీ ఉద్యమాన్ని ప్రభుత్వాలు పెనుతుఫానులు అతలాకుతలం చేయడంతో అంచనాలు వేయలేనంత నష్టం జరిగేపోయింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దేశంలోని 30 రాష్ట్రాల పరిధిలో ఎక్కడ మాధక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మావోయిస్టు పార్టీపై పెట్టిన దృష్టి కంటే నాలుగు రెట్లు అధికంగా సారించి మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు భారత ప్రభుత్వం వేలాది మంది భద్రత బలగాలను నిత్యం సెర్చ్ ఆపరేషన్‌లో ముందుకు దూసుకెళ్తున్నాయి.

కర్రెగుట్టల వైపు జనం వెళ్లవద్దు.. పోలీసుల అధేశాలు

ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యాన్ని భద్రత బలగాలు సంవత్సరాల తరబడి దాడులు ఉద్రితం చేయడంతో మావోయిస్టు ఆగ్రనేతలు రెండోవ కేటగిరికి చెందిన నేతలు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న సువిశాలమైన ఎత్తైన కర్రగుట్టల ప్రాంతంలో తలదాచుకుని 2020 నుండి 2026 వరకు ఇక్కడి నుండే కార్యకలాపాలు నిర్వహించడంతో చుట్టు 50కిలో మీటర్ల మేర కట్టుదిట్టమైన నాలుగంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంతంలో జీవనం సాగించడంతో మావోయిస్టుల ఆయుద గుండు సామాగ్రి, ఆర్థిక మూలాలు ఈ ప్రాంతంలోని సుమారు 200 కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉన్నట్లు భద్రత బలగాల ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. దట్టమైన అడవి ప్రాంతంలో అడుగడుగున ఎక్కడ మందు పాతరాలు అమర్చి ఉన్నాయో.. గుర్తించే పనిలోనే భద్రత బలగాలు ఆ దిశగా 8 మాసాలుగా ముందుకు సాగుతున్నాయి. కర్రెగుట్టల ప్రాంతంలో మందుగుండు సామాగ్రి పెద్ద మొత్తంలో లభ్యం కావడంతో అపరిమత్తమైన భద్రత బలగాలు అటవి ప్రాంతంలోని ఆ ప్రాంత ప్రజలను కర్రెగుట్టల వైపు వెళ్లవద్దని ప్రమాదాలు పొంచి ఉన్నాయని అధేశాలు జారీ చేసారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

టాప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త



:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు వెంటనే నూతన పీఆర్సీని అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. హుజురాబాద్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భారత ప్రభాకర్, చీకట్ల సమ్మయ్యలతో కలిసి ఆయన మాట్లాడుతూ...ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సెప్టెంబర్ 2026 నాటికే పీఆర్సీ నివేదికను తెప్పించుకొని నూతన పీఆర్సీని ప్రకటించాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటి వరకు కనీసం నివేదికను కూడా తెప్పించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా తాత్సారం చేయకుండా వెంటనే నివేదికను తెప్పించుకొని, కనీసం 50 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన నూతన పీఆర్సీని జూలై 2023 నుండి వర్తించేలా తక్షణమే అమలు చేయాలని కోరారు.అలాగే, ఈహెచ్ఎస్ అమలు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల నుండి గత కొన్ని నెలలుగా 1.5 శాతం కాంట్రిబ్యూషన్ వసూలు చేస్తున్నప్పటికీ, పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిరక్ష్య వైఖరి కారణంగా అనారోగ్యానికి గురైన వారు సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఈహెచ్ఎస్ పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకొని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. పదవీ విరమణ పొందిన పెన్షనర్లు తమ పెండింగ్ బకాయిల కోసం ఆందోళన చెందుతూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రాకుండా, బకాయిలన్నింటినీ ఏకమొత్తంలో వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని వివేకవర్ధిని మోడల్ హైస్కూల్ లో శనివారం న్యాయ అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ దేశంలో అమలులో ఉన్న ప్రాథమిక చట్టాలు, హక్కులు, బాధ్యతలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, పౌరుల హక్కుల రక్షణకు చట్టాలు ఏ విధంగా దోహదపడతాయో ఆయన వివరంగా తెలియజేశారు.ముఖ్యంగా సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, ఇతర నేరాలు, వాటికి విధించే కఠిన శిక్షల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. పేదలు, బాధితులు మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చట్టాలపై విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాడిశెట్టి ప్రసాద్ జడ్జి కిరణ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సదస్సులో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వైరా ఎమ్మెల్యే కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో ఏమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే రామ్‌దాస్ నాయక్ కుమార్తె డాక్టర్ గాయత్రి, రామ్ నాయక్ నిశ్చితార్థ వేడుకల్లో శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు

హుజూరాబాద్ వార్త



జమ్మికుంటలో రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 15 కోట్ల నిధుల నుండి, పట్టణంలోని 8వ వార్డు మారుతి నగర్‌లో రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భూమి పూజ చేశారు. స్థానిక కౌన్సిలర్ కొలుగురి సురేష్‌తో కలిసి ఆయన ఈ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కౌన్సిలర్ సురేష్ వార్డులోని రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తున్నారని ప్రశంసించారు. తమ పాలకవర్గం ఉన్నంతకాలం 8వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని, స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో వార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే జమ్మికుంట పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ త్వరలోనే అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొలుగురి సురేష్, మున్సిపల్ మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి, ఏఈ వికాస్, స్థానిక నాయకులు వడ్లకొండ రమేష్, శ్రీకాంత్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త



:పద్మశాలి సంఘ భవనం నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు గాను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ చేనేత సెల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా పద్మశాలీల ఆత్మగౌరవ భవనానికి నిధులు మంజూరు చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు బండారి సదానందం, రాష్ట్ర, చేనేత సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రామచంద్రం, చందుపట్ల జనార్ధన్, మార్త రవీందర్, వేముల యాదగిరి, చిలకమారి శ్రీనివాస్, రామచంద్రం, కెఆర్ బిక్షపతి, కమలాకర్, పుల్ల రాధ, సబ్బని రాజేందర్, దేవసాని ప్రియదర్శిని, కుడికాల ప్రభాకర్, సాగర్, సంఘం సత్యనారాయణ, సంఘం శ్రీనివాస్, ముషం రాజేందర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పూర్తి పారదర్శకత కోసమే సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) మచ్చ గీత తెలిపారు. శుక్రవారం హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో 17వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 20 గ్రామాలకు సంబంధించి 01.04.2025 నుండి 31.03.2026 వరకు ఏడాది కాలంలో ఉపాధి హామీ కింద (వి.బి.జి రామ్ జి) చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి, ఆ నివేదికలను ప్రజావేదికలో సమర్పించాయి. ఈ సందర్భంగా తనిఖీ బృందాలు అభ్యంతరం వ్యక్తం చేసిన పనులపై డీఆర్డీఓ మచ్చ గీత సమగ్రంగా విచారణ జరిపి, కొన్ని గ్రామాల్లో నిధుల రికవరీకి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం

మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జ్ రమేష్ బాబు

హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ట్రాన్స్‌జెండర్లపై వివక్ష, వేధింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా ఇన్‌చార్జ్ రమేష్ బాబు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు హక్కులు, సంక్షేమం, రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం2019 ప్రకారం వారికి వివక్ష, వేధింపుల నుంచి రక్షణ ఉందని వివరించారు. విద్య, ఉపాధి, నివాసం తదితర అంశాల్లో చట్టం కల్పించిన హక్కులను వివరించారు. ఎవరైనా అవమానించినా, వేధించినా లేదా హక్కులకు విరుద్ధంగా వ్యవహరించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ పరిధిలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా వారి భద్రత, సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చట్టపరమైన హక్కులపై సోషల్ మీడియా ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లను సమానత్వ భావనతో గౌరవించాలని ప్రతి ఒక్కరికీ సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రవళి, షీ టీమ్ ఎస్ ఐ లావణ్య, ఏ ఎస్ ఐలు అంజయ్య, పోలీస్ సిబ్బంది, పెద్దపల్లి భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఆశిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య

ఎన్‌హెచ్‌ఎం నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు



పెద్దపల్లి, ప్రభాతవార్త: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కొన్నేళ్లుగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు పలుమార్లు ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపట్టినా శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. 2024లో వేతన బకాయిలు, కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ కోసం, 2026 ఫిబ్రవరిలో పెండింగ్ వేతనాలు, కనీస వేతనాల కోసం నిరసనలు చేపట్టినా పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ.. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించిన ఉద్యోగులు నేడు ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేయడం అన్యాయమన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా సమ్మెను అణచివేయాలని చూడటం వల్ల ప్రజారోగ్య సేవలకు కూడా నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని, హామీలతో కాలయాపన చేయకుండా స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యుడు కె. రాజు, ఎన్‌హెచ్‌ఎం సంఘ నాయకులు స్కైలాబ్ రాణి, నర్మదా, రవళి, మేఘమాల, కొమురయ్య, శ్రావణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



వార్డుల్లో డ్రైనేజీ సమస్యలకు త్వరలో పరిష్కారం చూపిస్తాం

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని 21, 23 వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక కౌన్సిలర్ జడల సురేందర్‌తో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించి మురుగునీటి కాలువల పరిస్థితిని పరిశీలించారు. 23వ వార్డు హనుమాన్ నగర్ 11వ వీధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నందున సంబంధిత అధికారులతో చర్చించి కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపడతామని చెప్పారు. 21వ వార్డు శాంతినగర్‌లో డ్రైనేజీ సదుపాయం లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన ఆయన, తాత్కాలికంగా కచ్చా కాలువ ఏర్పాటు చేసి మురుగునీరు నిల్వ ఉండకుండా చూస్తామని, అనంతరం నూతన సీసీ డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణా రావు ఆధ్వర్యంలో కౌన్సిల్ సహకారంతో పెద్దపల్లి పట్టణంలోని మొత్తం 36 వార్డుల్లో సీసీ డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ..

8వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

లబ్ధిదారులకు కార్డులు అందజేసిన కౌన్సిలర్ చింతల రాజు

సుల్తానాబాద్, ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు సూచించారు. పట్టణంలోని 8వ వార్డు అశోక్‌నగర్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. నూతన స్మార్ట్ కార్డుల విధానం ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతోపాటు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జీపీఓ మహేందర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు నల్ల శ్రీలత, రమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రాజేశం, బోగిరి విజయకుమార్, వార్డు ప్రజలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



క్రీడా మైదానమే విజయాలకు తొలి మెట్టు

చదువుతోపాటు ఆటలకూ ప్రాధాన్యమివ్వాలి.. మేయర్



గోదావరిఖని,ప్రభాతవార్త: చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రామగుండం మేయర్ మహంకాళి స్వామి అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్నే కాకుండా మానసిక వికాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్17 బాలికల వాలీబాల్ పోటీలను ఆయన సందర్శించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, జిల్లాపేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశానికి మీడియాను అనుమతించండి

మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు 23వ వార్డు కౌన్సిలర్ విజ్ఞప్తి



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మీడియాను అనుమతించాలని 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు ఒక వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో శాసన సభ్యులు సమస్యల పట్ల మాట్లాడే విషయాలను మీడియా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న విధంగానే కౌన్సిల్‌లో చర్చించిన అభివృద్ధి, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పట్టణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పన్నులు కట్టే ప్రజలకు వాటిని ఏ విధంగా ఖర్చు పెడుతున్నాం, ఏ విధమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలియజేయాల్సిన అవసరం ఉందని, అప్పుడే కౌన్సిల్ పట్ల ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఏర్పడుతుందని, అందుకే కౌన్సిల్ సమావేశానికి మీడియాను అనుమతించాలని వివరించారు.

ఓదెలలో నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నల్ల ఫౌండేషన్ అధినేత నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఓదెల మండల కేంద్రంలో అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి నల్ల మనోహర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. నల్ల మనోహర్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నల్ల ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. బీజేపీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు రామినేని రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు తీర్థాల కుమార్, దాత రాకేష్ పటేల్, క్యాతం సాయి, బోడకుంటి హరీష్, కలికోట రామ్ చరణ్, పవన్, గట్టు రాము తదితర నాయకులు, నల్ల ఫౌండేషన్ ప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నిరుపేదలు విద్యార్థులకు ఈ పథకం ఎంతో మేలు

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి అల్పాహార పథకాన్ని శుక్రవారం చొప్పదండి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నిరుపేదలు చదువుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుం దన్నారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం అందించడంతోపాటు వారితో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, డిసిసి వర్కింగ్ కమిటి ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ నిజానపురం చందు, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మండల



పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు, మునిగాల రాజేందర్, మహేశుని మల్లేశం, చాంద్ పాషా, కళ్యాణపు శ్రీనివాస్, మచ్చ రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

అపరాలకు 500 రూపాయల బోనస్

సహకార సంఘ నిర్ణయం అభినందనీయం .. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి సహకార సంఘం సభ్యులైన రైతులు పండించే అపరాల పంటలకు సహకార సంఘం తరపున రూ. 500ల బోనస్ చెల్లిస్తామని పాలకవర్గం ప్రకటించడం సంచలన నిర్ణయమని, రైతు సంక్షేమం కోసం సహకార సంఘం తీసుకుంటున్న చర్యలకు ఇది నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్ నినో పరిస్థితిలో అధిక నీటి వినియోగంతో పండే వరి పంటకు ప్రత్యామ్నాయంగా రైతులు అరుతడి పంటల సాగువైపు మళ్లేలా పప్పు ధాన్యాలకు మద్దతు ధరతో పాటు రూ. 500 లు బోనస్ ప్రకటిస్తూ రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా చొప్పదండి పాలకవర్గం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని కొనియాడారు. అంతే కాకుండా రైతులు పండించిన పప్పు దాన్యాల పంటలను సంఘం ద్వారా కొనుగోలు చేసి వాటిని పప్పులుగా మార్చేందుకు దాల్ మిల్లు ఏర్పాటు చేసి నాణ్యమైన పప్పులను ప్రజలకు అందించాడానికి చేసిన తీర్మానం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. అనంతరం ప్యాక్స్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ కె జి నుంచి యునివర్సిటీ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని పునరుద్ఘటించారు. అనంతరం పురాతన



శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని సందర్శించి కూల్చివేతకు తగు చర్యలకు అధికారులను ఆదేశించారు.ఉపాధ్యాయులు పాఠశాలలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు, విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డైరెక్టర్ కొట్టే చందు, సీఈఓ తిరుపతి రెడ్డి, ఏ ఓ అంజీత్ కుమార్, ఎంఈవో జ్యోతి, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఎంపీడీఓ వేణుగోపాల్ రావు, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, ప్యాక్స్ డైరెక్టర్ లు, సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ప్రభాతవార్త : రామడుగు మండలంలోని కొక్కర కుంట, మోతే, రామడుగు, షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించి, రైతును ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు దళారుల మోసాలకు గురికాకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని లబ్ధి పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్ఎంపీ భవనంలో నూతన బోరు పంపును ప్రారంభించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 25, స్మార్ట్ రేషన్ కార్డులను 50, ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెక్టింగ్ లబ్ధిదారులకు 12 పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, సింగిల్



విండో చైర్మన్ కోల రమేష్ ఎంపీడీవో రాజేశ్వరి ఎమ్మార్వో రాజమల్లయ్య మురళి కృష్ణారెడ్డి,సర్పంచుల పోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం, ఓం ప్రకాష్, అంజలి, శైలజ అశోక్, భవాని ప్రవీణ్, మొయిజ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు రైతులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాంపూర్ పద్మనాయక వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం రాంపూర్ గ్రామ పద్మనాయక వెలమ సంక్షేమ మండలి నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా సంక్షేమ మండలి అధ్యక్షునిగా అయిల్నేని వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా బొంకూరి వేణుగోపాల్ రావు, ప్రచార కార్యదర్శిగా పైడిపల్లి గంగారావు, కోశాధికారిగా బొంకూరి రంగారావు తోపాటు కార్యవర్గ సభ్యులుగా దొంతి నేనీ సత్యనారాయణ రావు, చిన్నమనేని విష్ణు బాబు, బొంకూరి కోటేశ్వర్ రావు, పైడిపల్లి సునీతలు ఎన్నికయ్యారు,



చొప్పదండి వార్త



13వ వార్డులో అభివృద్ధికి మరో ముందడుగు

డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, 13వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. చొప్పదండి మున్సిపాలిటీ సాధారణ నిధులతో డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరమండ్ల మానస గంగయ్యతో కలిసి 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ డ్రైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో ప్రజలు ఎదుర్కొన్న మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ, వార్డులో పరిశుభ్రతతో పాటు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ వడ్నూరి అనూష శ్యామ్ సుందర్, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి, సైండ్ల రవి, వల్లాల రాజేశం, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



మల్యాల,ప్రభాతవార్త మల్యాల మండలం లోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశా లకు చెందిన ఇంటర్ విద్యార్థి కె, శ్రావణి ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 19 కళాశాల బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 6 నుండి 8 వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల మానస తెలిపారు,

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు



మల్యాల ,ప్రభాతవార్త: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ పోటీలలో మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, వ్యర్థాల నిర్వహణ, వ్యర్థం నుండి అర్థం, వ్యర్థ తల వెంట్రుకలతో ఎరువును తయారు చేయడం, వ్యర్థ తల వెంట్రుకలను ఉపయోగించి జలాశయాల నుండి నూనెను శుభ్రం చేయడం వంటి ప్రాజెక్టు అంశాలపై అద్భుతమైన ప్రతిభ కనబరిచి పాఠశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి సాయి పల్లవి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి వర్ష శ్రీ ఎంపికైనట్లు వివరించారు, ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు కళాశాలకు చెందిన అధ్యాపకులు అభినందించారు,

మెసేజ్ వచ్చింది.. డబ్బేది?ఫోన్లలో జమ.. ఖాతాల్లో మాయం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం నిధుల జమ విషయంలో రైతులకు విచిత్రమైన పరిస్థితి ఎదురవుతోంది. రైతు భరోసా నిధులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు రైతుల సెల్‌ఫోన్లకు సందేశాలు వస్తున్నప్పటికీ, వాస్తవంగా ఖాతాల్లో నగదు కనిపించకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చినట్లు కనిపిస్తున్న సందేశాలను చూసి డబ్బులు జమయ్యాయని సంతోషించిన రైతులు, బ్యాంకు ఖాతాలను పరిశీలించగా నగదు లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుతో రైతులకు అందుతున్న సందేశాల్లో రైతు భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.12 వేల చొప్పున జమ చేసినట్లు సమాచారం అందుతోంది. అయితే సందేశంలో స్పష్టంగా నగదు జమ అయినట్లు పేర్కొంటున్నప్పటికీ, ఖాతాలో మాత్రం ఆ మొత్తం జమ కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం నుంచి అధికారికంగా నగదు జమ అయినట్లు సందేశం వచ్చినప్పుడు రైతులు బ్యాంకు ఖాతాల్లో కూడా అదే మొత్తం కనిపించాలని ఆశిస్తున్నారు. కానీ సందేశాలు రావడం, ఖాతాల్లో నగదు లేకపోవడం వంటి పరిస్థితులతో అసలు నిధులు విడుదలయ్యాయా? నగదు జమ ప్రక్రియలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తాయా? లేక ఇతర కారణాలతో ఆలస్యం అవుతోందా? అన్న ప్రశ్నలు రైతుల్లో తలెత్తుతున్నాయి.వ్యవసాయ పనులకు పెట్టుబడి అవసరమైన సమయంలో రైతు భరోసా సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర



వ్యవసాయ అవసరాల కోసం ఈ నిధులపై ఆశలు పెట్టుకున్న రైతులకు ఇలాంటి పరిస్థితి ఎదురవడం ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం నిధులు జమ చేసినట్లు సందేశాలు పంపిస్తుండగా, మరోవైపు బ్యాంకు ఖాతాల్లో నగదు కనిపించకపోవడంతో రైతులు ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొంది.సందేశాలు పంపించడంతోనే సరిపెట్టకుండా, వాస్తవంగా రైతుల ఖాతాల్లో నగదు జమ అయిందా లేదా అన్నది సంబంధిత అధికారులు పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. రైతుల సందేహాలకు సమాధానం చెప్పడంతో పాటు నిధుల జమలో ఉన్న సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు భరోసా పేరుతో వస్తున్న సందేశాలపై అధికారులు స్పష్టత ఇచ్చి రైతుల అయోమయానికి తెరదించాలని రైతులు కోరుతున్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి తోడ్పడతాయి

వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్

వేములవాడ డబ్ల్యూ సిసి లోగో ఆవిష్కరించిన వేములవాడ టౌన్ సిఐ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ అన్నారు గురువారం వేములవాడ డబ్ల్యు సి సి లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యం శారీరక దృఢత్వం కోసం వాకింగ్ చేయాలని యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. వాకింగ్ తోపాటు క్రికెట్ క్రీడ ను ప్రోత్సహించేందుకు డబ్ల్యు సిసి వారు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కొనరావుపేట ఎస్సై రామ్మోహన్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు,



డబ్ల్యూ సి సి గౌరవ అధ్యక్షులు బుట్టం దేవరాజు, డబ్ల్యూ సి సి అధ్యక్షులు మోటూరి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ రమణా ,ప్రధాన కార్యదర్శి మ్యాకల మనోజ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బెజ్జంకి రవీందర్ క్యాషియర్ ముక్క సందీప్, తిరుపతి, శరత్ చంద్ర ప్రశాంత్ గోపి మహేష్ సుధాకర్ నరేష్ టీం సభ్యులు పాల్గొన్నారు

శ్మశానవాటిక నుంచి ఐసీయూకు

ఎమ్మెల్యే చొరవతో బాధితుడికి మెరుగైన వైద్యం

..వేములవాడ ప్రభాత వార్త:

అనారోగ్యంతో బాధపడుతూ శ్మశానవాటికలో ఆశ్రయం పొందుతున్న నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అండగా నిలిచారు. చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత గత ఐదేళ్లుగా వేములవాడలో నివాసం ఉంటోంది. ఆమె కుమారుడు మర్రిపల్లి రాకేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, అద్దె ఇల్లు ఖాళీ చేయించడంతో దిక్కుతోచని స్థితిలో కుమారుడితో కలిసి శ్మశానవాటికలో తలదాచుకుంది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి బాధితుడికి వైద్యం అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్ బాధితుడిని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి



ఐసీయూలో చేర్పించారు. వైద్యులు రాకేష్‌కు మెరుగైన చికిత్స ప్రారంభించారు.చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండా రాజశేఖర్, మూడపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తతత

అనారోగ్యంతో ఉన్న యువకుడికి అద్దె ఇంట్లో నో ఎంట్రీ

.. వైకుంఠధామమే ఆశ్రయం!

వేములవాడ ప్రభాతవార్త:

మానవత్వం మంటగలిసిన హృదయవిదారక ఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి అద్దె ఇంట్లో ఆశ్రయం కరువవడంతో, చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు అతడిని వైకుంఠధామానికి తరలించాల్సిన దుస్థితి ఏర్పడింది. అనారోగ్యంతో ఉండడం అద్దె ఇల్లు కావడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత కుటుంబం గత ఐదేళ్లుగా వేములవాడలో నివాసం ఉంటోంది. ఆమె కుమారుడు



మర్రిపల్లి రాకేష్ జాండీస్‌తో పాటు శ్వాస సంబంధిత సమస్యలతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. మరోవైపు అద్దె ఇంటి యజమాని అభ్యంతరం తెలపడంతో రాకేష్‌ను వైకుంఠధామానికి తీసుకెళ్లాల్సి వచ్చింది. కుమారుడి ప్రాణాలు కాపాడుకోవాలనే తల్లి ఆవేదన, ఉండటానికి గూడు లేక శ్మశానవాటికలో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి స్థానికులను కలచివేసింది.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి ఫ్లెక్సీల ప్రచారం

చందుర్తి : ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై చందుర్తి మండలం సనుగుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఫ్లెక్సీల ద్వారా ప్రచారాన్ని చేపట్టారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ రకాల పథకాలను ఫ్లెక్సీల రూపంలో సనుగుల. దేవుని తండా గ్రామాలలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో సగానికి పైగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల కార్యదర్శి ఎగోలపు గణేష్ గౌడ్. మండల బూత్ కన్వినర్ గంగాధర సురేష్ బాబు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తాము ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు.ఇలాంటి కరువు పరిస్థితులో ప్రధానమంత్రి ఫసల్ బీమా



యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూర్ల రెడ్డి. బూత్ ఏజెంట్లు దుంపేట లక్ష్మీనారాయణ, ప్యాటల రాజు,మోకేనపల్లి మల్లేశం,పిట్టల రాజు, మురుపా క దేవయ్య, సురేష్,భూక్యా తిరుపతి, నాయక్, కొన్నల రాజేశం,నరగుల తిరుపతి, దుంపేట శేకర్, పవన్, తేజ, శశి, షామెల్ తదితరులు పాల్గున్నారు.

వేములవాడ వార్త

ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేయాలి

బీజేపీ నాయకులు సారం పల్లి రాజు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బీజేపీ నాయకులు సారం పల్లి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. వెంట పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి చిత్తశుద్ధి చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

అమిరి శెట్టి భూమి రెడ్డి యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉన్నంత లక్ష్యాల కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గౌడ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

గౌడ సంఘాల జిల్లా నాయకులు నాగుల సాంబయ్య గౌడ్


బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలో గౌడ గీత కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని గౌడ సంఘం జిల్లా నాయకులు నాగుల సాంబయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌడ కార్మికులకు ప్రమాద వశాత్తు మరణిస్తే నష్టపరిహారం పెంచాలని కోరారు.గీత కార్మికులకు ఎలక్ట్రికల్ బైక్ లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

.గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

చందుర్తి,నవంబర్ 6: ప్రభాతవార్త



ఉపాధి కోసం గల్ఫ్ దేశాలు వెళ్లి అకాల మరణం చెందిన గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటారు. విగ్నేశ్వర ఎన్నారై (దుబాయ్) యూత్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల చందుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుక రవి,కథలాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన పోన్నం హరీష్ గౌడ్ గుండెపోటుతో దుబాయిలో మృతి చెందారు. శుక్రవారం మృతుల కుటుంబాలకు దుబాయ్ ఎన్నారై విగ్నేశ్వర యూత్ సభ్యులు రూ,10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచిన దుబాయ్ ఎన్నారై యూత్ సభ్యులకు బిజెపి నాయకులు మార్త సత్తయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గంగ మల్లేశం,రవి, తిరుమలరావు, ద్యావ సుధాకర్, పోతరాజు శ్రీనివాస్ లు ఉన్నారు.

టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ డీసీపీ

జేఎన్టీయూ, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాల సందర్శపరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు

అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో టీజీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన భద్రతా ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో, పెద్దపల్లిలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో చేపట్టిన భద్రతా చర్యలు,పోలీస్ బందోబస్తు,పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.



పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంథని సీఐ బుద్దె స్వామి రామగిరి ఎస్సై తాడవేణి శ్రీనివాస్ ఉన్నారు

అమరవీరుల ఆశయ సాధన కొసం ప్రతిఘటన పోరాట మార్గం లొ పోరాడుదాం

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సెంటనరీకాలనీ లో అమరుల కు ఘనంగా నివాళులు

రామగిరి ప్రభాతవార్త

సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఈనెల 1 నుండి 9 వరకు అమరవీరుల వర్ధంతి సంతాప సభల పిలుపులో భాగంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో విప్లవోద్యమంలో అమరులైన వీరులకు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్నమాట్లాడుతూ..దేశం లొ నూతన ప్రజాస్వామిక విప్లవం రావాలని, దోపిడీ పిడన, అణిచివేత లకు వ్యతిరేకం గా పోరాడిన విప్లవ వీరులందరికి మరణం లేదని, వ్యవస్థ మార్పు కొసం విప్లవ ప్రతిఘటన పోరాట పందా సరైన మార్గం అని, అమరుల బాట లో మనం ప్రయణం చేయాలనీ అతివాద మితవాద నయా రివిజనిస్టు పార్టీలకు బూర్జవ భూస్వామ్య దొరల దోపిడీలకు ప్రజా వ్యతిరేక పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా దున్నేవారికి భూమి కావాలని కార్మిక రాజ్య స్థాపన ధ్యేయంగా దోపిడి పీడనలు లేని



మనిషిని మనిషి దోచుకునే అసమానతలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా 1969 నుండి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, పోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, గడ్డం వెంకట్రరామయ్య నాటినుండి నేటి వరకు 15,000 మందికి పై గా వీరులు వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తునప్రాయంగా అర్పించి అమరులయ్యారని వారి ఆశయ సాధన వెలుగులో మనమందరం పోరాటాలలో భాగస్వాములై ప్రయాణం చేసినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళ్ళని వారి బాటలో మనమందరం కలిసి నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ , ఐఎఫ్ టీ యు జిల్లా నాయకులు బి అశోక్ ,పి రమేష్ , పి రాజనర్స్, జి లింగన్న, సత్తి, సమ్మయ్య, శ్రీనివాస్, మోహన్, మల్లమ్మ, బానమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలకు, వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులు పూర్తయితే కూరగాయల వ్యాపారులకు, పట్టణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్కెట్‌లో వ్యాపారులకు, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు



లేకుండా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.మంథని పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెంటరీ రాజు, ఎల్లంకి వంశీ, మున్సిపల్ ఏఈ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

మానకొండూరు మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం. .రంగపేట, మద్దికుంట ల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మానకొండూర్, ప్రభాతవార్త :

గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేవల్లి రాజలింగం అన్నారు. మండలం లోని రంగపేట, మద్దికుంట గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ(మహిళా సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూరు మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ రేవల్లి రాజలింగం మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, తేమ శాతం సరిగా ఉంచుకుని ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని కోరారు.ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్, తూకంలో



పారదర్శకత పాటించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్,కొత్త రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్, ఊటూర్ సొసైటీ అధ్యక్షులు నాగిశెట్టి రాజయ్య,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, గోపు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్, దూలం వీరస్వామి గౌడ్, రామాంజనేయులు, ముక్కెర సతీష్,బండి సమ్మయ్య, మాతంగి సహదేవ్, వేల్పుల కొమరయ్య,గుడాల మహేందర్, రామాంజనేయులు, ఉప సర్పంచులు కొమురయ్య యాదవ్, మాతంగి సహదేవ్, ఏపిఎం రాజేందర్, సీసీ మురళి, చంద్రమోళి, మహిళా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

మంథని వార్త

ఎల్ నీనో ప్రభావం... ఆరుతడి పంటలు వేయండి

సర్పంచ్ ప్రతిమ,ఏ.ఈ.ఓ అరవింద్



రామగిరి ప్రభాతవార్త

ఎల్ నీనో ప్రభావం... ఆరుతడి పంటలు వేయలని సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, రామగిరి ఏ.ఈ.ఓ గుడికందుల. అరవింద్ అన్నారు. రామగిరి మండలం రత్నపూర్ రైతు వేదికలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. పెసల్లు,నువ్వులు, మినుములు, కుసుమలు వంటి పంటలు సాగు చేయాలని సూచించారు. అలాగే రైతులకు ఆయిల్ ఫామ్ సాగు గురించి తెలియజేస్తూ ఆయిల్ ఫామ్ లో వస్తున్న సబ్సిడీ ల గురించి వివరించారు. అవగాహన కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాదాసి రాజయ్య కుమారుడు శివకృష్ణ శ్యామల ఎంగేజ్మెంట్ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం పాల్గొన్నారు. త్వరలో పెళ్లి చేసుకోబుతున్న నూతన జంటకు ఆయన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లక్కారం గ్రామ అధ్యక్షుడు పంజాల కుమారస్వామి, సీనియర్ నాయకులు, కార్యకర్తలున్నారు.

విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలి

ముత్తారం తహశీల్దార్ ఆంజనేయులు

అడవీ శ్రీరాంపూర్ పాఠశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలు

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులు చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించుకోవాలని ముత్తారం తహశీల్దార్ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ పాఠశాలలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన సార్వత్రిక ఓటు హక్కు విలువను, దాని ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్నవారే భవిష్యత్తులో ఓటర్లుగా మారుతారని, మంచి సమాజం, సమర్థవంతమైన పరిపాలన ఉండాలంటే పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్యంపై అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ ఉద్దేశంతోనే విద్యాసంస్థల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వ్యాసరచన పోటీల్లో ఎన్. అజయ్, యు. మన్విత, క్విజ్ పోటీల్లో పవిత్ర, అజయ్, రిత్విక్, మన్విత విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ. ఓదెలు, ఉపాధ్యాయులు కె. మహిపాల్ రెడ్డి, నర్సింహ రెడ్డి, సునీత, సతీష్ కుమార్, మాలతి, కరుణ, మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు శోభరాణి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలు,అనారోగ్య బాధితులకు మాజీ మంత్రి పరామర్శ

గొల్లపల్లి, (ప్రభాతవార్త):

గొల్లపల్లి మండలంలోని చెందోలి, రాఘవపట్నం గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు. అలాగే వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ జ్వరం బారినపడి మృతి చెందిన చెందోలి గ్రామానికి చెందిన పిట్టల రమేష్ కుటుంబ సభ్యులను, రాఘవపట్నం గ్రామంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఆడెపు మధు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిట్టల రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వయసులోనే ఇద్దరు యువకులు మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా ఇస్రాజ్‌పల్లె మాజీ



సర్పంచ్ కందుకూరి చిరంజీవి కుమార్తె, మాజీ సర్పంచ్ భార్గవి, వెంగలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగంటి తిరుపతి సోదరుడి కుమారుడు ఇనుగంటి హన్షిత్ బాబు, గంగాదేవిపల్లెకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలకాని రాజన్నలను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య చికిత్స వివరాలపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) అధ్యక్షుడిగా నరేష్

గొల్లపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనంలో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించి, సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా జేరిపోతుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా చెవులమద్ది రమేష్, గౌరవ అధ్యక్షులుగా చెవులమద్ది హనుమాన్లు, చిర్ర దిలీప్, ఉపాధ్యక్షులుగా నక్క అశోక్, జంగిలి శ్రీనివాస్, సలహాదారుగా చెవులమద్ది గంగాధర్, కోశాధికారిగా చెవులమద్ది మల్లేష్, ప్రచార కార్యదర్శిగా చెవులమద్ది తిరుపతిని ఎన్నుకున్నారు. వీరితో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం డప్పు చప్పులతో అంబేద్కర్ సంఘ భవనం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా తరలివచ్చి బి ఆర్



అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం నూతన అధ్యక్షుడు జేరిపోతుల నరేష్,కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు సంఘ ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు పుష్పగ్గుచ్ఛ అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

సర్పంచుల అధికారాలు, ఆర్థిక స్వయంప్రతిపత్తికి చర్యలు తీసుకోవాలి

ఎంపీడీవో, ఎంపీవోలకు గొల్లపల్లి మండల సర్పంచుల ఫోరం వినతి

గొల్లపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త):

గ్రామపంచాయతీల పరిపాలనలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, సర్పంచులకు తగిన అధికారాలు కల్పించాలని కోరుతూ గొల్లపల్లి మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవోలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామపంచాయతీల పరిపాలనలో సర్పంచుల పాత్ర, సొంత ఆదాయ వనరుల అభివృద్ధి, ఆర్థిక స్వయంప్రతిపత్తి, అభివృద్ధి పనుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామపంచాయతీ పరిధిలో గృహ నిర్మాణ అనుమతులు జారీ చేసే సమయంలో కార్యదర్శులు ఏకపక్షంగా వ్యవహరించకుండా, సర్పంచుల సమన్వయంతో అనుమతులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి సవరించని ఇంటి పన్నుల వివరాలను సరిచేసి, గ్రామపంచాయతీల ఆదాయాన్ని పెంచుకునేందుకు ఈపంచాయతీ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్‌ను కార్యదర్శులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన విధంగా గ్రామపంచాయతీల సొంత ఆదాయాన్ని



జాతీయ బ్యాంకుల్లో ప్రత్యేక ఖాతాల ద్వారా వినియోగించుకునే విధానాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు. స్థానిక అభివృద్ధి అవసరాలకు పంచాయతీల నిధులను నేరుగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా మెజర్‌మెంట్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. పీఆర్ శాఖతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర అర్హత కలిగిన ఇంజినీరింగ్ శాఖల ద్వారా కూడా మెజర్‌మెంట్లు నిర్వహించే వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వయంప్రతిపత్తి కల్పించి, పరిపాలనాపరమైన సమస్యలను పరిష్కరిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులను మరింత వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి తిరుపతి, సర్పంచులు కాసం రాజశేఖర్, మేడిపల్లి రాంరెడ్డి, సల్లూరి శోభన్ గౌడ్ ,మ్యాక స్వామి,బెక్కెం గంగారం, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం

నరసింహునిపేట, దోమలకుంటలో సి సి కెమెరాలను ప్రారంభించిన డీఎస్పీ పురుషోత్తం రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

గ్రామాల్లో నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి అన్నారు.పెగడపల్లి మండలంలోని నరసింహునిపేట గ్రామంలో సర్పంచ్ రాజమణి మల్లారెడ్డి ఆధ్వర్యంలో, దోమలకుంట గ్రామంలో సర్పంచ్ బండారి మన్నెమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు, అవాంఛనీయ



సంఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల సీఐ రాజ్‌కుమార్, పెగడపల్లి ఎస్సై కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, ఉపసర్పంచులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటిన సేవామూర్తి.. భోజేందర్ రెడ్డి

!ఆలయాల అభివృద్ధికి రూ.1.25 లక్షల విరాళం

గొల్లపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త)

:మండలంలోని వెలుగుమట్ల గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి విరాళం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.75 వేలు మార్కండేయ ఆలయంలో నూతన గదుల నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేశారు. మొత్తం రూ.1.25 లక్షల విరాళాన్ని ఆలయాల అభివృద్ధికి అందించి తన ఉదారతను చాటుకున్నారు.ఈ



సందర్భంగా గ్రామ సర్పంచ్ నక్క ప్రవంతి జమ్లాకర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు భోజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆలయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు గ్రామంలోని ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ని పరామర్శించిన కొప్పుల ఈశ్వర్



బుగ్గారం ప్రభాతవార్త

మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిరినేని మల్లేశం ను పరామర్శించారు. శుక్రవారం రోజున నివాసానికి వెళ్లిన కొప్పుల ఈశ్వర్ మల్లేశం ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, శస్త్రచికిత్స అనంతర జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తి కోలుకుని, పునరారోగ్యంతో ప్రజాసేవలోకి తిరిగిరావాలని ఆకాంక్షి ంచారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ జెడ్పిటిసి జలేంధర్, సర్పంచ్ శ్రీనివాస్, బాలబక్తుల కిషన్, మాజీ సర్పంచ్ జగన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బుగ్గారం గ్రామంలో నూతన హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం గ్రామ అభివృద్ధిలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సహకారంతో గ్రామంలో రెండు నూతన సెంట్రల్ పోల్స్ ఏర్పాటు చేసి, వాటిపై హైమాస్ట్ లైట్లను అమర్చడం జరిగింది. 2వ వార్డులో ఒకటి, అలాగే 4వ మరియు 5వ వార్డులను కలిపే చౌరస్తా వద్ద మరొకటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన హైమాస్ట్ లైట్లను బుగ్గారం గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ ప్రారంభించారు.ఈ హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు, ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉండనుంది. ముఖ్యంగా చౌరస్తాల వద్ద వెలుతురు పెరగడం వల్ల ప్రజలకు భద్రతతో కూడిన వాతావరణం కలగనుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, గోపులాపూర్ గ్రామ సర్పంచ్ బీర్పూరి తిరుపతి, వెల్గొండ గ్రామ సర్పంచ్ నీలం నందిని సంతోష్, సంధ్యయ్యపల్లె గ్రామ సర్పంచ్ గాదె మహేష్, బుగ్గారం గ్రామ ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.వార్డు సభ్యులు దూడ సుజాత , కేలేటి శిరీష , పొగుల సమత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరం

150 మందికి పైగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు

గొల్లపల్లి, (ప్రభాతవార్త):



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని చందోలి గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజలకు ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా 150 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష ్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొమ్మన కుమార్, పూర్వ ప్రధాన కార్యదర్శి సాయిని నరహరి తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.3.79 కోట్ల నిధులు మంజూరు

నాబార్డ్ పథకం కింద 28 అదనపు గదుల నిర్మాణానికి ఆమోదం

సీఎం డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలిపిన టీపీసీసీ కోఆర్డినేటర్ ఎండీ అవేజ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (జీజేసీ)లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నాబార్డ్ పథకం కింద రూ.3.79 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కళాశాలలో మొత్తం 28 గదుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం జీఓ ఆర్‌టీ నెం.180, తేదీ 29092026 ద్వారా నిధులు కేటాయించింది. ఈ నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు టీపీసీసీ కోఆర్డినేటర్ ఎండీ అవేజ్ శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అవేజ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ విద్యా సంవత్సరానికి నాబార్డ్ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2,069 తరగతి గదులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ



లక్ష్యమని పేర్కొన్నారు. మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 28 గదులు మంజూరు కావడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని, కళాశాల అభివృద్ధికి దోహదపడుతుందని ఎండీ అవేజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



సేవా దృక్పథానికి ఎన్ఎస్ఎస్ వేదిక..

రామకిష్టాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ప్రారంభం

కొడిమ్యాల, ప్రభాతవార్త: విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవా తత్పరత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కీలక పాత్ర పోషిస్తుందని సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో చేపట్టిన ఏడు రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజం పట్ల బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. తాను కూడా విద్యార్థిగా ఉన్న సమయంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా పనిచేశానని, ఆ అనుభవం తనలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు నేడు ప్రజాప్రతినిధిగా ఎదిగేందుకు పునాదిగా నిలిచిందని వివరించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా పొందిన అనుభవం జీవితాంతం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు రామకిష్టాపూర్‌ను ఎంపిక చేసుకోవడం అభినందనీయమన్నారు. వాలంటీర్లు చేపట్టే కార్యక్రమాలకు గ్రామస్తుల సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్ శిబిరం లక్ష్యాలను వివరిస్తూ ఏడు రోజులపాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు, పరిసరాల పరిశుభ్రత, ఎల్‌ఈడీ వీధిదీపాలపై అవగాహన, మూఢనమ్మకాల నిర్మూలన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శిబిర ప్రారంభోత్సవం అనంతరం వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బండ్ల భాస్కర్ మాట్లాడుతూ వారం రోజులపాటు వాలంటీర్ల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రమేష్, గ్రామ నాయకులు రాఘవరెడ్డి, వార్డు సభ్యులు రాజేందర్, సాయి, ఉపాధ్యాయుడు రాజయ్య, అధ్యాపకులు కొట్టాల తిరుపతిరెడ్డి, చెలిమల జయపాల్ రెడ్డి, పి.తిరుపతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిపాలనా యంత్రాంగము ప్రత్యేక చొరవతో

దత్తత వివాదానికి సామరస్య పూర్వక పరిష్కారం..

చిన్నారి శ్రేయస్సు, ఉజ్వల భవిష్యత్తే ప్రధాన లక్ష్యం

మానవతా దృక్పథంతో నిర్ణయం

హిందూ దత్తత నిర్వహణ చట్టం-1956 ప్రకారం ప్రక్రియ పూర్తి

దత్తత వివాదం పరిష్కారం కావడంతో రిట్ అప్పీల్ ఉపసంహరణకు ప్రభుత్వానికి నివేదిస్తాం.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: చిన్నారుల సంక్షేమం, వారి భవిష్యత్తు భద్రత, చట్టపరమైన హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జగిత్యాల జిల్లా పరిపాలనా యంత్రాంగము స్పష్టం చేసింది. జగిత్యాల జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన దత్తతకు సంబంధించి తలెత్తిన వివాదాన్ని జిల్లా పరిపాలనా యంత్రాంగము ప్రత్యేక చొరవతో, మానవతా దృక్పథంతో, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సామరస్యపూర్వకంగా పరిష్కరించారు. చిన్నారి భవిష్యత్తును ప్రభావితం చేసే సున్నితమైన అంశం కావడంతో ఈ వ్యవహారాన్ని జిల్లా పరిపాలనా యంత్రాంగము ప్రత్యేకంగా పరిగణించారు. దత్తతకు సంబంధించిన వివాదం కొనసాగడం వల్ల చిన్నారి సంక్షేమం, కుటుంబ వాతావరణం, భవిష్యత్తు భద్రతపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. చిన్నారి ప్రయోజనాలకే అత్యున్నత ప్రాధాన్యదత్తతకు సంబంధించిన అంశాల్లో కేవలం సాంకేతిక, పరిపాలనాపరమైన విషయాలకే పరిమితం కాకుండా, చిన్నారి శ్రేయస్సు, మానసిక ప్రశాంతత, కుటుంబ భద్రత, విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అవకాశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా పరిపాలనా యంత్రాంగము భావించింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, దత్తత వివాదానికి చట్టబద్ధమైన పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపట్టారు. చట్టబద్ధంగా దత్తత ప్రక్రియ పూర్తిహిందూ దత్తత మరియు నిర్వహణ చట్టం 1956 ప్రకారం దత్తత ప్రక్రియను చట్టబద్ధంగా స్థానిక జగిత్యాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పూర్తి చేశారు. సంబంధిత బాలల సంక్షేమ అధికారుల సమక్షంలో దత్తతకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా చిన్నారి భవిష్యత్తుకు చట్టపరమైన భరోసా కల్పించే దిశగా ముఖ్యమైన ముందడుగు పడింది. దత్తత ప్రక్రియలో చట్టపరమైన నిబంధనల అమలు, చిన్నారి ప్రయోజనాల పరిరక్షణ, సంబంధిత కుటుంబాల మధ్య సామరస్యపూర్వక పరిష్కారం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. దత్తత వివాదానికి శాంతియుత పరిష్కారంగతంలో వివాదాస్పదంగా మారిన ఈ దత్తత వ్యవహారం జిల్లా పరిపాలనా యంత్రాంగము చొరవతో శాంతియుతంగా పరిష్కారమైంది. చిన్నారి ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని, సంబంధిత వర్గాల మధ్య నెలకొన్న వివాదానికి పరిష్కారం లభించేలా జిల్లా యంత్రాంగం వ్యవహరించింది. ఈ పరిణామంతో చిన్నారి కుటుంబ వాతావరణంలో భద్రంగా పెరిగేందుకు, విద్యాభ్యాసం కొనసాగించేందుకు, భవిష్యత్తులో చట్టపరమైన హక్కులను పొందేందుకు మార్గం సుగమమైంది. రిట్ అప్పీల్ ఉపసంహరణకు ప్రభుత్వానికి నివేదిస్తాందత్తతకు సంబంధించిన సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారం కావడంతో, ఈ వ్యవహారానికి సంబంధించి గతంలో దాఖలు చేసిన రిట్ అప్పీల్ ఉపసంహరణ కొరకు ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా పరిపాలనా యంత్రాంగము తెలిపారు. చిన్నారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివాదాన్ని కొనసాగించకుండా, చట్టబద్ధమైన పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. మానవతా దృక్పథంతో కూడిన పరిపాలనకు నిదర్శనంప్రభుత్వ పరిపాలనలో చట్టబద్ధతతో పాటు మానవతా విలువలకు కూడా సముచిత ప్రాధాన్యత ఉండాలనే విషయాన్ని ఈ పరిణామం ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన సున్నితమైన సమస్యలను పరిష్కరించే సందర్భంలో వారి భవిష్యత్తు, భద్రత, సంక్షేమం అన్నింటికంటే ముఖ్యమని ఈ వ్యవహారం స్పష్టం చేస్తోంది.



క్రీడలు పోటీ దత్వాన్ని పెంచుతాయిఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

కొత్తపల్లి, ప్రభాతవార్త


క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు లతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలో ఆల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ కు చెందిన డి. అక్షిత్ రెడ్డి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ చాంపియన్షిప్ అండర్ 17 విభాగంలో పాల్గొని అద్భుత ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా అద్భుతమైన ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ప్రభుత్వ కొనుగోలు సెంటర్‌లకు ధాన్యం తీసుకురావాలి

రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది

చొప్పదండి, ప్రభాతవార్త: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలంటే తప్పకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చి లబ్ధి పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు



నిజానపురం చందు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు, సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ మునిగాల నరేష్, మునిగాల సుధాకర్, డి పి ఎం వేణుగోపాల్, ఏపిఎం భార్గవ్, వాణిశ్రీ, సి సి శ్రీనివాస్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి వరం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇల్లు మంజూరు.. నిర్మాణ పనులకు భూమిపూజ

పెగడపల్లి, ప్రభాతవార్త:

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి అన్నారు.పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బీర్ల మోనిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని, సొంత ఇల్లు లేని విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి మోనిక కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు.మంజూరైన ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి గురువారం రాములపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్



రాములు గౌడ్, పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బండారి శ్రీనివాస్, రమేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కట్ల సత్తయ్య, కట్ల శ్రీను, దీకొండ మహేందర్, నిరటి రాజేందర్, అత్తిని తిరుపతి, కాంగ్రెస్ నాయకులు కుమార్, రవి, రాజయ్య, మల్లేశం, కొరోబార్ మల్లయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిల్ భేటీ

17 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అజెండాలోని 17 అంశాలను ప్రవేశపెట్టగా, వాటన్నింటికీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ఎల్‌నినో ప్రభావంతో పట్టణ పరిధిలో తలెత్తే తాగునీటి ఎద్దడి నివారణ కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 10 లక్షలు కేటాయించారు. అలాగే గణేష్ నగర్ డంపింగ్ యార్డులో అంతర్గత లైటింగ్, సీసీ రోడ్లు, షెడ్ నిర్మాణం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 నిధుల నుండి రూ. 60 లక్షలు మంజూరు చేస్తూ తీర్మానించారు. డంపింగ్ యార్డులో



ప్రస్తుతం ఉన్న 25 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక లోడ్ పడుతున్నందున, దాని స్థానంలో కొత్తగా 100 కేవీఏ సామర్థం గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 5 లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గూడూరి అంజలి, కమిషనర్ బి. కిషన్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి జి. అభినవ్, టీపీఎస్ ఎస్. శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. కిరణ్, టెక్నికల్ అధికారి నరేష్, జూనియర్ అకౌంటెంట్ సి.హెచ్. గోపాల్ రెడ్డి, వ్యవస్థాపన క్లర్క్ టి. భవర్ సింగ్, ఆర్ఐ ఎస్. శ్రీకాంత్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెప్పిందే చేస్తాం... హుజురాబాద్ రూపురేఖలు మార్చి చూపిస్తాం

రూ. 15 కోట్లతో పట్టణ ప్రగతికి బాటలు

ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఇతర నాయకుల్లాగా కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రజలకు ఏదైతే చెప్తామో దాన్ని చేసి చూపిస్తామని, హుజురాబాద్ రూపురేఖలు మార్చి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు తమపై పెట్టిన నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తూ, రూ. 15 కోట్లతో పట్టణ ప్రగతికి బాటలు వేస్తున్నామన్నారు. అందులో భాగంగా హుజురాబాద్ పట్టణ సుందరీకరణ కోసం శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని చౌరస్తా వద్ద కొబ్బరికాయ కొట్టి నాలుగు ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులకు ప్రణవ్ శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో రూ. 1.50 కోట్లతో నాలుగు ప్రధాన చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో రూ. 4.5 కోట్లతో సీసీ రోడ్లు, రూ. 2.5 కోట్లతో డ్రైనేజీ పనులు, చిన్నారుల ఆహ్లాదం కోసం చిల్డ్రన్ పార్క్‌తో పాటు ఇతర అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అలాగే గ్రామాల్లో హైమాస్ట్ లైట్లు, తాగునీటి ఇబ్బందులు కలగకుండా రూ. 58 లక్షలతో బోర్లను మంజూరు



చేయించినట్లు వెల్లడించారు. నిరుపేదల పాలిట వరం ఇందిరమ్మ ఇళ్లు....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇళ్లు లేని నిరుపేదల పాలిట వరంగా మారిందని, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోందని వొడితల ప్రణవ్ అన్నారు. పీసీసీ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండలంలోని ధర్మరాజుపల్లిలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్లలోనే దీపావళి వేడుకలు జరుపుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4,50,000 ఇళ్ల మంజూరు కాగా 2,21,500 ఇళ్లు పూర్తయ్యాయని, నియోజకవర్గంలో మంజూరైన 5,500 ఇళ్లలో ఇప్పటి వరకు 2,500 పైచిలుకు ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షుడు, జిల్లా అధికార ప్రతినిధులు, యూత్, సేవాదళ్, మైనారిటీ విభాగాల నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్.

.సైదాపూర్,నవంబర్(ప్రభాతవార్త)

:రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారుల పాలు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,పీఏసీఎస్ చైర్మన్ దొంత సుధాకర్,పంతంగి రవిందర్ లు అన్నారు.శుక్రవారం మండలం లోని వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెన్నంపల్లి, లస్మన్నపల్లి,ఎఖ్లూస్ పూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తోపాటు వెన్నంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పంతంగి రవీందర్, సర్పంచులు మొల్గూరి చిరంజీవి,మ్యాకల స్వప్న,మేకల భాగ్యలక్ష్మి,సంఘం సీఈవో చెల్మల్ల మల్లారెడ్డి,మాజీ చైర్మన్ సారబుద్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి,గుండారపు శ్రీనివాస్,బైరి రాజు,కందుల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సంఘం డైరెక్టర్లు,అసిస్టెంట్ సీఈవో కొట్టె భాస్కర్ రెడ్డి,సంఘం సిబ్బంది అనిల్ రెడ్డి,సుశీల,రైతులు,మాజీ డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,హమాలీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసమే సామాజిక తనిఖీలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పూర్తి పారదర్శకత కోసమే సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) మచ్చ గీత తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో 17వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 20 గ్రామాలకు సంబంధించి 01.04.2025 నుండి 31.03.2026 వరకు ఏడాది కాలంలో ఉపాధి హామీ కింద (వి.బి.జి రామ్ జి) చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి, ఆ నివేదికలను ప్రజావేదికలో సమర్పించాయి. ఈ సందర్భంగా తనిఖీ బృందాలు అభ్యంతరం వ్యక్తం చేసిన పనులపై డీఆర్డీఓ మచ్చ గీత సమగ్రంగా విచారణ జరిపి, కొన్ని గ్రామాల్లో నిధుల రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా రైల్వే అధికారి

మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత



పెగడపల్లి, ప్రభాతవార్త:

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమని బతికపల్లి గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి అన్నారు.పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి అమృతమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రైల్వే అధికారి బాలుసాని రవికుమార్ గౌడ్, తండ్రి నర్సింగం గౌడ్, మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని అమృతమ్మ కుమారులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మాట్లాడుతూ.. రవికుమార్ గౌడ్ గతంలో కూడా పలువురు నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారని, ఆపద సమయంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. ఆయన సేవలు అభినందనీయమని గ్రామ ప్రజలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బాలుసాని ముని గౌడ్, ముంజ మధుకర్ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, బాలుసాని శ్రీనివాస్ గౌడ్, పంజాల భాస్కర్ గౌడ్, బాలుసాని సాయి, పోచంపల్లి రవి, రాగల్ల శంకర్, బాలుసాని నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత.. భూగర్భ జలాల పెంపునకు చర్యలు

వెంగళాయిపేటలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గం

పెగడపల్లి, ప్రభాతవార్త:



భూగర్భ జలమట్టాలు తగ్గకుండా వర్షపు నీటిని ఒడిసిపట్టి భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో వెంగళాయిపేట గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా గురువారం గ్రామానికి చెందిన గూడూరి బుచ్చవ్వనర్సయ్య ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మాణ పనులను సర్పంచ్ మోకెనపల్లి గోపాల్, గ్రామ కార్యదర్శి మధు, కారోబారి గురిజాల మల్లయ్య ప్రారంభించారు. ఇంటి వద్ద ముగ్గు పోసి పనులకు లాంఛనంగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.వర్షపు నీటిని ఒడిసిపడదాం.. భూగర్భ జలాలను పెంచుదాం.. భావితరాలకు నీటి భద్రత కల్పిద్దాం అని పిలుపునిచ్చారు.

అంగన్వాడీ కేంద్రంలో సీమంతం, అక్షరాభ్యాసం వేడుకలు

రాజారాంపల్లి అంగన్వాడీ కేంద్రం1లో ఘనంగా కార్యక్రమాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాజారాంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం1లో సీమంతం, అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కనకలక్ష్మి హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. తల్లులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొన్నారు.